<u>ముసాయిదా</u>

**(భారత గెజిట్, ఎక్స్ట్రార్డినరీ, పార్ట్ – 2, సెక్షన్ 3, సబ్ సెక్షన్ (II) తేదీ ...... ఏప్రిల్ 2010న ప్రచురితం కానుంది)**

భారత ప్రభుత్వం

**పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ**

కొత్త ఢిల్లీ, తేదీ .... ఏప్రిల్, 2010

ఎస్.ఓ. ........ (ఇ).– 19 ఫిబ్రవరి 1991వ తేదీన ఎస్.ఓ నెంబర్ 114 (ఇ) నోటిఫికేషన్ ద్వారా తీర ప్రాంత పరిరక్షణ లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటు, విస్తరణ, కార్యక్రమాలు, ప్రక్రియలను నియంత్రిస్తూ కేంద్ర ప్రభుత్వం కోస్టల్ రెగ్యులేషన్ జోన్ను ప్రకటించింది.

*'భారత దేశంలో **6000** కిలో మీటర్ల తీర రేఖ ఉంది. ఈ రెండు నోటిఫికేషన్లను అనుసరించి, అమలు చేయటం ఈ తీర రేఖ విస్తరించి ఉన్న తీర ప్రాంత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల బాధ్యత' అని రిట్ పిటీషన్ నెం.**664 (1993)**కు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం **19** ఏప్రిల్ **1993** వ తేదీన కేంద్ర ప్రభుత్వాన్ని, తీర ప్రాంత రాష్ట్రాలను ఆదేశించింది.*

*సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా తీర ప్రాంతాల రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికలను సిద్ధం చేశాయి. వీటిని **27** సెప్టెంబర్ **1996**లో మార్పులతో అంగీకరించటం జరిగింది.*

*వివిధ కమిటీలు, చట్ట సంబంధమైన తీర్పులు, రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తులు, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాల విజ్ఞప్తులు, సాధారణ ప్రజానీకం నుంచి అందిన వినతుల ఆధారంగా నోటిఫికేషన్ లోని ప్రాథమిక లక్ష్యంను దృష్టిలో ఉంచుకొని ఈ నోటిఫికేషన్లో ఎప్పటికప్పుడు సవరణలను తీసుకు రావటం జరిగింది.*

*తీర ప్రాంతాల సుస్థిరాభివృద్ధితో పాటు తీర ప్రాంత వనరుల పరిరక్షణ సాధ్యమయ్యేలా చేసేందుకు, నోటిఫికేషన్ను సమర్థవంతంగా అమలు చేసేందుకు భారత ప్రభుత్వ పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వ శాఖ ప్రొఫెసర్ ఎం.ఎస్.విశ్వ నాథన్ అధ్యక్షతన నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. పర్యావరణ చట్టం, సముద్ర ప్రాంత జీవ వైవిధ్యం, తీర ప్రాంత భౌగోళికాంశాలు, పర్యావరణ ఆర్థిక శాస్త్రం, సామాజిక – ఆర్థిక అంశాలు, రిమోట్ సెన్సింగ్, కోస్టల్ ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, మెరైన్ ఫిషరీస్ వంటి వివిధ రంగాలకు చెందిన నిపుణులతో కూడిన కమిటీ ఈ నోటిఫికేషన్ను (అన్ని సవరణలతో సహా) గత కమిటీల సిఫార్సులు, న్యాయ సంబంధమైన ఆదేశాలు, వివిధ భాగస్వాముల వినతుల ఆధారంగా సమీక్షించింది. శాస్త్రీయ నియమాలకు అనుగుణంగా తీర ప్రాంత నిర్వహణను చేపట్టేందుకు తగిన సవరణలను సూచించటంతో పాటు, అవసరమైతే, తీర ప్రాంత నియంత్రణ ఫ్రేమ్వర్క్ను రూపొందించింది.*

పైన పేర్కొన్న నిపుణుల కమిటీ కేంద్ర పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖకు తన నివేదికను 14 ఫిబ్రవరి 2005వ తేదీన సమర్పించింది. ప్రస్తుతం ఉన్న నియంత్రణలను, వ్యవస్థాగత నిర్మాణాలను బలోపేతం చేయటంతో పాటు సంరక్షణ విషయంలో అంతరాలను పూడ్చి తీర ప్రాంతం లోని జీవ, నిర్జీవ వనరుల స్థితిని మెరుగుపరచటం ద్వారా తీర ప్రాంత వనరుల నిర్వహణను మెరుగు పర్చటం, తీవ్రమైన వాతావరణ మార్పులు, భౌగోళిక సంఘటనల కారణంగా ముంపునకు గురికాకుండా తీర ప్రాంత ప్రజానీకాన్ని, నిర్మాణాలను సంరక్షించటం, ద్వీపాలలో నివసించే ప్రజానీకానికి జీవనోపాధి భద్రతను బలోపేతం చేయటం వంటి వానికి అవసరమైన సిఫార్సులను ఈ నివేదికలో పేర్కొనటం జరిగింది.

పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 (29 ఆఫ్ 1986) లోని సబ్ సెక్షన్ (1) క్లాజ్ (5) ఆఫ్ సబ్ సెక్షన్ (2) ఆఫ్ సెక్షన్ 3 క్రింద ఎస్ఓ నెంబర్ 1761 (ఇ) తో 22 జూలై 2008 వ తేదీన కేంద్ర పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ ముసాయిదా నోటిఫికేషన్‌ను జారీ చేస్తూ దీని ప్రభావానికి గురయ్యే ప్రజల సూచనలను, అభ్యంతరాలను వ్యక్తం చేయవలసిందిగా కోరింది.

కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖకు భారీ సంఖ్యలో అందిన సలహాలు, అభ్యంతరాలను ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామి నాథన్ అధ్యక్షతన ఏర్పడిన నిపుణుల కమిటీ పరిశీలించింది.

ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామి నాథన్ అధ్యక్షతన నిపుణుల కమిటీ ముసాయిదా తీర ప్రాంత నిర్వహణ నోటిఫికేషన్, 2008 కి సంబంధించి అందిన కామెంట్లను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత భాగస్వాములతో సంప్రదింపులు జరిపి తుది నివేదిక 'ఫైనల్ ఫ్రాంటియర్'ను 16 జూలై 2009వ తేదీన సమర్పించింది. ఈ నివేదికలో ముసాయిదా తీర ప్రాంత యాజమాన్య నిర్వహణ నోటిఫికేషన్, 2008ని రద్దు కావించి, సిఆర్‌జెడ్ నోటిఫికేషన్‌ను బలోపేతం చేయవలసిందిగా పేర్కొంది. కేంద్ర పర్యావరణం, అటవీ మంత్రిత్వ శాఖ ఈ నివేదికలోని సిఫార్సులను అంగీకరించి ముసాయిదా సిఎంజెడ్ నోటిఫికేషన్, 2008ని నిలిపి వేసింది.

భారతీయ తీర ప్రాంతం రెట్టింపు బలహీనంగా మారిందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. ఒకవైపు నుంచి పారిశ్రామిక, పట్టణ అభివృద్ధి కారణంగా వత్తిళ్లు పెరుగుతుంటే, మరొకవైపు శీతోష్ణస్థితి మార్పుల కారణంగా సంభవిస్తున్న తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల వంటి ప్రమాదాలు వచ్చిపడుతున్నాయి. వీటన్నిటి కారణంగా తీర ప్రాంతంపై దృష్టిని కేంద్రీకరించి, తీరాన్ని, తీర ప్రాంతాల్లో నివసించే ప్రజానీకాన్ని సంరక్షించవలసిన అవసరం ఉత్పన్నమవుతోంది. మత్స్యకారుల కమ్యూనిటీలకు ఆవాసాలుగా తీర ప్రాంతాలున్నాయనేది స్పష్టం. సంరక్షణా చర్యలు కారణంగా ఒకవైపు, అభివృద్ధి కారణంగా మరోవైపు ఈ కమ్యూనిటీలు మరింత ప్రమాదంలో చిక్కుకొన్నాయనేది వాస్తవం. తీర ప్రాంత యాజమాన్య నిర్వహణకు సంబంధించిన భవిష్యత్ విధానాలు ఈ పద్ధతిలో మార్పు తీసుకు రావాలి. బలహీన జీవావరణ వ్యవస్థలను సంరక్షించే విధానాలను అన్వేషించాలి. తీర ప్రాంతం లోని ప్రజల జీవనోపాధులను, ఆవాసాలను సంరక్షించాలి. ఇదే ముందున్న సవాలు. దేశం లోని తీర ప్రాంత యాజమాన్య నిర్వహణ విధానాల బలోపేతానికి కమిటీ ఎన్నో సిఫార్సులను చేసింది.

ఈ నివేదికను, దానిలోని సిఫార్సులను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం మత్స్యకార కమ్యూనిటీలు, స్థానిక స్థనిక ప్రజలు, ప్రభుత్వేతర సంస్థలతో ఆగస్ట్ 2009 నుంచి మార్చి 2010 మధ్య కాలంలో సంప్రదింపులు జరిపింది. ఈ కన్సల్టేషన్‌లను సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ నిర్వహించి నివేదికను 25 మార్చి 2010న సమర్పించింది.

తీర ప్రాంతాల లోని జనసంఖ్యాక సంబంధ వత్తిళ్లు, భూభౌగోళిక, జీవావరణ సంబంధ ప్రత్యేకతలను బట్టి కొన్ని ప్రాంతాలను ప్రత్యేకంగా పరిగణించాలనే ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామినాథన్ నివేదిక, సిఇఇ అందజేసిన నివేదికలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించింది.

ప్రజలతో సంప్రదింపుల వలన వచ్చిన ఫలితాలు, 16 జూలై 2009వ తేదీన సమర్పించబడిన ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామినాథన్ కమిటీ నివేదికలో చేసిన సిఫార్సుల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 (29 ఆఫ్ 1986) లోని సబ్ సెక్షన్ (1) క్లాజ్ (V)ఆఫ్ సబ్ సెక్షన్ (2) ఆఫ్ సబ్ సెక్షన్ (3) మరియు పర్యావరణ (పరిరక్షణ) నియమాలు, 1986 లోని సబ్ రూల్ (3) ఆఫ్ రూల్ 5 క్రింద ఒక ప్రతిపాదనను చేయదలిచింది. భారత ప్రభుత్వ పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ 19 ఫిబ్రవరి 1991వ తేదీన దేశం లోని తీర ప్రాంతాల సంరక్షణ లక్ష్యంగా చేసిన ఎస్ఓ నెంబర్ 114 (ఇ) నోటిఫికేషన్‌లకస్థానంలో విడుదల చేస్తున్న ముసాయిదా నోటిఫికేషన్ ను ప్రభావితులయ్యే ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు ప్రచురించటం జరుగుతోంది. ఈ నోటిఫికేషన్ అధికారిక గెజిట్‌లో ప్రచురితం అయిన అరవై రోజుల తర్వాత ముసాయిదా నోటిఫికేషన్‌ను పరిగణన లోకి కేంద్ర ప్రభుత్వం తీసుకొంటుందని నోటీసు జారీ చేయటం జరుగుతోంది.

ఈ ముసాయిదా ప్రతిపాదనకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, సలహాలు వ్యక్తం చేయదలిచిన వారు నిర్ణీత వ్యవధిలోగా కార్యదర్శి, పర్యావరణం మరియు అడవుల మంత్రిత్వ శాఖ, పర్యావరణ భవన్, సిజిఓ కాంప్లెక్స్, లోధి రోడ్డు, కొత్త ఢిల్లీ – 110 003 చిరునామాకు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. లేదా ఈ మెయిల్ *secy@menf.nic.in* కు పంపవచ్చు.

## ముసాయిదా ప్రతిపాదన

## తీర ప్రాంత నియంత్రణ (సిఆర్‌జెడ్), 2010

స్థానిక కమ్యూనిటీలకు జీవనోపాధి భద్రతను కల్పించేందుకు, తీర ప్రాంతాల పరిరక్షణకు, ఆయా ప్రాంతాల ప్రత్యేక పర్యావరణాన్ని, సముద్ర తీర ప్రాంతాన్నీ కాపాడేందుకు; తీర ప్రాంతాలలో సంభవించే ప్రకృతి విపత్తులు, గ్లోబల్ వార్మింగ్ కారణంగా సముద్ర మట్టాలు పెరగటం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని, శాస్త్రీయ నియమాలకు అనుగుణంగా నిరంతరాభివృద్ధి కొనసాగేలా చేసేందుకు పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 (29 ఆఫ్ 1986) లోని సెక్షన్ 3, సబ్ సెక్షన్ (2) లోని సబ్ సెక్షన్ (1), క్లాజ్ (V) క్రింద సంక్రమించిన అధికారాల ద్వారా కేంద్ర ప్రభుత్వం దేశం లోని తీర ప్రాంతాలు, టెరిటోరియల్ వాటర్ (సరిహద్దు జలాలు)

***పరిమితి వరకు ఉన్న నీటి విస్తీర్ణాన్ని అండమాన్, లక్షద్వీప్ దీవులు, ఈ దీవుల చుట్టూ ఉన్న సముద్ర ప్రాంతాలను మినహాయించి, తీర ప్రాంత నియంత్రణ (CRZ) పరిధి లోనికి తీసుకు వస్తూ ఆయా ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పటం, విస్తరించటం, కార్యక్రమాలు, ప్రక్రియలను నిర్వహించటం, ఉత్పత్తి లేదా హజార్డస్ సబ్‌స్టెన్సెస్ (హాండ్లింగ్, మేనేజ్‌మెంట్ అండ్ ట్రాన్స్‌బౌండరీ మూవ్‌మెంట్) రూల్స్, 2009 లో పేర్కొన్న ప్రకారం హానికర పదార్థాల హాండ్లింగ్, నిల్వ లేదా తొలగింపులను చేపట్టటంలో నియంత్రణలను విధించటం జరిగింది.***

పర్యావరణ (పరిరక్షణ) నియమాలు, 1986 లోని నియమం 5 లోని ఉప నియమం (3) లోని క్లాజ్ (డి) ద్వారా సంక్రమించిన అధికారాలకు లోబడి , -

2. కేంద్ర ప్రభుత్వం క్రింద ప్రాంతాలను CRZ గా ప్రకటించటంతో పాటు ఈ నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి పరిశ్రమల ఏర్పాటు, విస్తరణ, కార్యక్రమాలు, ప్రక్రియలను సిఆర్‌జెడ్ లో చేపట్టటంలో క్రింద నియంత్రణలను విధిస్తుంది.

*i)* *సముద్రం వైపు నుంచి భూభాగం వైపునకు హై టైడ్ లైన్ (హెచ్‌టిఎల్) నుంచి 500 మీటర్ల ప్రాంతం వరకు ఉన్న భూ భాగం*

*ii)* *సముద్రంతో సంబంధం కలిగి ఉండి, ఆటుపోట్ల ప్రభావానికి గురయ్యే జలాశయాల పక్క భూభాగం వైపునకు హెచ్‌టిఎల్ నుంచి 100 మీటర్ల వరకు ఉన్న ప్రాంతానికి సిఆర్‌జెడ్ వర్తిస్తుంది. ఆటుపోట్ల ప్రభావానికి లోనయ్యే జలాశయాలు అంటే సముద్రంలో తలెత్తే ఆటుపోట్ల అలల ప్రభావానికి గురయ్యే జలాశయాలని అర్థం. ఎంత దూరం వరకు ఆటుపోట్ల ప్రభావం ఉందనే దానిని బట్టి, జలాశయాల పక్కన ఉన్న ప్రాంతాలలో అభివృద్ధిని నియంత్రించాల్సి ఉంటుంది. సంవత్సరంలో అత్యంత పొడిగా ఉన్న కాల వ్యవధిలో కొలిచిన శాలైనిటీ గాఢత వేయికి 5 భాగాలు (పిపిటి)ని ఆధారంగా చేసుకొని, ఎంత దూరం వరకు ఆటుపోట్ల ప్రభావం ఉంటుందనేది తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికలలో (సిజెడ్ఎంపి) స్పష్టంగా గుర్తించి, నమోదు చేయాలి.*

*(సముద్రం, అఖాతం, ద్వీపకల్పం, క్రీక్‌లు, బ్యాక్ వాటర్స్, లాగూన్‌లు ఆటుపోట్ల ప్రభావానికి గురయ్యే జలాశయాలవుతాయి)*

*iii)* ***భూభాగం వైపునకు హెచ్‌టిఎల్ నుంచి 500 మీటర్ల దూరం మరియు ప్రమాద రేఖల మధ్య ఉన్న ప్రాంతం. ప్రమాద రేఖ అంటే ఆటుపోట్లు, అలలు, సముద్ర మట్టం పెరుగుదల, తీర రేఖలో మార్పులను పరిగణన లోనికి తీసుకొంటూ సర్వే ఆఫ్ ఇండియా (ఎస్ఓఐ) ద్వారా పర్యావరణం మరియు అడవుల మంత్రిత్వ శాఖ నిర్ధారించిన రేఖ.***

*iv)* *హెచ్‌టిఎల్, లో టైడ్ లైన్ (ఎల్‌టిఎల్) ల మధ్య ఉన్న భూభాగం.* ***దీనినే ఇంటర్ టైడల్ జోన్‌గా కూడా వ్యవహరిస్తారు.***

v) *సముద్రానికి సంబంధించి ఎల్‌టిఎల్ నుంచి టెరిటోరియల్ వాటర్ పరిమితి (12ఎన్ఎం) మధ్య ఉన్న జల విస్తీర్ణం లేదా ఆటుపోట్లకుప్రభావానికి గురయ్యే జలాశయాలకు సంబంధించి ఎల్‌టిఎల్ నుంచి ఎల్‌టిఎల్‌లకు మధ్య ఉన్న నీటి విస్తీర్ణం.*

2.1 స్ప్రింగ్ టైడ్ సమయంలో అత్యున్నత నీటి రేఖ భూమి పైన ఎంత వరకు చేరుతుందో ఆ రేఖను ఈ నోటిఫికేషన్ నిమిత్తం హెచ్‌టిఎల్‌గా పరిగణించటం జరుగుతుంది. అనుబంధం-I లోని సాధారణ మార్గదర్శకాలను అనుసరించి కేంద్ర ప్రభుత్వం అనుమతించిన డీమార్కేటింగ్ అథారిటీ లేదా అథారిటీలు దేశం లోని అన్ని ప్రాంతాలలో ఏకరీతిన హెచ్‌టిఎల్‌ను నిర్ధారించటం జరుగుతుంది.

3. సిఆర్‌జెడ్‌లో నిషేధించిన కార్యక్రమాలు : -

3.1 సిఆర్‌జెడ్‌లో ఈ క్రింది కార్యక్రమాలను నిషేధించటం జరిగింది.

i) కొత్త పరిశ్రమల ఏర్పాటు, విస్తరణ క్రిందివి మినహా, -

అ) నీటితో నేరుగా సంబంధం ఉన్నవి లేదా ఫోర్‌షోర్ సౌకర్యాలు ప్రత్యక్షంగా అవసరమైనవి

ఆ) అణు శక్తి శాఖ ప్రాజెక్టులు

ఇ) కాలుష్యం కలిగించని సిఆర్‌జెడ్ ప్రత్యేక ఆర్థిక మండళ్ల (ఎస్ఇజెడ్) లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం, ఇతర సేవా పరిశ్రమలు

ఈ) సాంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసే సౌకర్యాలు, సిఆర్‌జెడ్ -I(i) గా వర్గీకరించని ప్రాంతాలలో డీశాలైనేషన్ ప్లాంట్‌ల ఏర్పాటు

ఉ) నవీ ముంబాయ్ ప్రాంతానికి తగిన విధంగా తీర ప్రాంత పర్యావరణానికి వాటిల్లిన నష్టాన్ని పూడ్చేందుకు అవసరమైన, అనువైన పర్యావరణ పరిరక్షణ చర్యలకు స్థానం కల్పించేందుకు వీలుగా సవివరంగా శాస్త్రీయ అధ్యయనాన్ని చేపట్టటం ద్వారా నవీ ముంబాయ్‌లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్‌ను అభివృద్ధి చేయటం

ii) నెం.ఎస్.ఓ. 594 (ఇ) తేదీ 28 జులై 1989, 27.11.1989 వ తేదీ ఎస్.ఓ.నెం. 966 (ఇ), జిఎస్ఆర్ 1037, 5 డిసెంబర్ 1989 తేదీలతో పర్యావరణం మరియు అడవుల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం చమురు నిల్వ హాండ్లింగ్ లేదా ఉత్పత్తి లేదా హానికర పదార్థాల తొలగింపు

అ) ఓడల నుంచి పోర్టులు, టెర్మినల్స్, రిఫైనరీల లోనికి లేదా వీటి నుంచి ఓడల లోనికి హానికర పదార్థాల బదిలీ

ఆ) ఈ ప్రకటనకు జత చేసిన అనుబంధం–II లో పేర్కొన్న ప్రకారం పెట్రోలియం ఉత్పత్తులు, లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్‌ల స్వీకరణ, నిల్వ సౌకర్యాలు, పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖకు చెందిన ఆయిల్ ఇండస్ట్రీ సేఫ్టీ డైరెక్టరేట్ జారీ చేసిన మార్గదర్శకాలు, భద్రతా నియంత్రణలు, పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల అమలుకు లోబడి, ఇంకా కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నియమ నిబంధనలకు లోబడి, సిఆర్‌జెడ్-I(i) గా వర్గీకరించని ప్రాంతాల్లో లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జి) రీగ్యాసిఫికేషన్ కొరకు సౌకర్యాల కల్పన

సిఆర్‌జెడ్-I(i) గా వర్గీకరించని ప్రాంతాల లోని ఆ జోన్ లోనే ఎరువులు, అమ్మోనియా, ఫాస్ఫారిక్ ఆమ్లం, గంధకం, సల్ఫ్యూరిక్ యాసిడ్, నైట్రిక్ యాసిడ్, వంటి ఎరువుల ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాల స్వీకరణ, నిల్వలకు సౌకర్యాల కల్పనకు కూడా అనుమతి ఉండాలి.

iii) వేర్‌హౌసింగ్ తో సహా చేపల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, విస్తరణ (అనుమతించిన ప్రాంతాల్లో సహజంగా చేపలను ఎండ బెట్టటం, హాచరీలను మినహాయించి); ఇప్పటికే ఉన్న చేపల ప్రాసెసింగ్ యూనిట్లు ఆధునికీకరణ నిమిత్తం అదనంగా అవసరమయిన పరికరాలు, కాలుష్య నియంత్రణ చర్యల నిమిత్తం ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ / ఫ్లోర్ ఏరియా రేషియో నియమాలకు లోబడి, 25 శాతం అదనపు ప్లింత్ ఏరియాను ఉపయోగించుకోవచ్చు. అయితే అదనపు ప్లింత్ ఏరియా యూనిట్ ఉన్న ప్రాంతం నుంచి సముద్రం వైపునకు ఉండకూడదు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (ఎస్‌పిసిబి), లేదా కాలుష్య నియంత్రణ కమిటీల ఆమోదం కూడా ఇందుకు తప్పని సరి.

iv) వ్యర్థాలు లేదా ఉద్గారాల తొలగింపునకు యూనిట్లు లేదా యంత్రాంగ ఏర్పాటు, విస్తరణ, అవసరమైన సౌకర్యాలు క్రింద పేర్కొన్నవి మినహాయించి,

అ) నీరు (నివారణ, కాలుష్య నియంత్రణ) చట్టం, 1974 (6 ఆఫ్ 1974) క్రింద అనుమతి పొంది శుద్ధి చేసిన వ్యర్థాలను నీటిలోకి వదిలి పెట్టటం

ఆ) తుపాను నీటి డ్రైన్‌లు

ఇ) సిఆర్‌జెడ్-I కాక సిఆర్‌జెడ్ ప్రాంతాలలో ఉన్న హోటళ్లు, బీచ్ రిసార్టుల నుంచి వెలువడే వ్యర్థాలు, ఉద్గారాల శుద్ధి, తొలగింపు

v) పరిశ్రమలు, నగరాలు, పట్టణాలు, ఇతర మానవ నివాస ప్రాంతాల నుంచి వెలువడే వ్యర్థాలు, ఉద్గారాలను శుద్ధి చేయకుండా విడుదల చేస్తుంటే, అటువంటి పద్ధతులను తొలగించేందుకు నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి **రెండు సంవత్సరాలకు మించకుండా,** నిర్ణీత కాల వ్యవధిలో సంబంధిత అధికారులు పథకాలను అమలు చేయాలి.

vi) నగర లేదా పట్టణ వ్యర్థాలను డంపింగ్ చేయటం, ***పారిశ్రామిక ఘన రూప వ్యర్థాలు,*** ఫ్లైయాష్ లను లాండ్ ఫిల్లింగ్ లేదా ఇతరాల నిమిత్తం వాడటం చేస్తుంటే నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఒక సంవత్సరం లోపుగా ఆ పద్ధతులను నిలిపి వేయాలి.

***రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు పైన పేర్కొన్న 3(v), 3(vi) ఐటమ్‌లకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించటంతో పాటు తీర ప్రాంతాల, జలాల కాలుష్య నివారణకు నిర్ణీత కాల వ్యవధికి అనువైన బడ్జెట్‌లను కూడా కేటాయించాలి. నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఆరు నెలల లోపుగా ఇందుకు సంబంధించి తీసుకున్న చర్యల వివరాలను పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖకు పంపి అనుమతి పొందాలి. ఆ తర్వాత, ఈ కార్యాచరణ ప్రణాళికలను రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు నిర్ణీత కాల వ్యవధి లోగా అమలు చేయాలి. కార్యాచరణ ప్రణాళికల అమలును పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ / కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) పర్యవేక్షిస్తాయి.***

viii) థర్మల్ పవర్ స్టేషన్లు లేదా ***ఇతర పారిశ్రామిక యూనిట్ల*** నుంచి బూడిద లేదా ఇతర వ్యర్థాలను డంపింగ్ చేయటం

xi) భూమి పునరుద్ధరణ, బండింగ్, లేదా సముద్రపు నీటి సహజ ప్రవాహ గతిని మార్చటం, క్రిందివి మినహా, –

అ) పోర్టులు, హార్బర్‌లు, జెట్టీలు, వార్ఫ్‌లు, క్వేలు, స్లిప్ వేస్, బ్రిడ్జిలు, సీలింక్స్, ***స్టిల్ట్‌లపై రోడ్లు వంటి ఫోర్ షోర్ సదుపాయాలు,*** నోటిఫికేషన్‌లో అనుమతించిన కార్యక్రమాలకు అవసరమైన ఇతర సదుపాయాల ఆధునికీకరణ లేదా విస్తరణకు అవసరమైన నిర్మాణాలు

ఆ) ***EIA అధ్యయనాలతో సహా ఇతర శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా*** భూక్షయం నివారణకు చర్యలు

ఇ) ***EIA అధ్యయనాలతో సహా ఇతర శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా*** వాటర్ వేస్, ఛానల్స్ లేదా పోర్టుల నిర్వహణ లేదా శుభ్ర పర్చటం

ఈ) ***ప్రఖ్యాతి గాంచిన జాతీయ సంస్థలు నిర్వహించిన EIA అధ్యయనాలతో*** సహా ఇతర శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా శాండ్ బార్‌ల నివారణ చర్యలు, టైడల్ రెగ్యులేటర్ల ఏర్పాటు, వరద నీటి డ్రెయిన్‌లు లేదా ఉప్పు నీరు చొచ్చుకు రాకుండా నివారించే నిర్మాణాలు, ***మంచినీటి రీఛార్జికి*** తీసుకొనే చర్యలు

***తీర రేఖ మార్పులకు లోనవుతున్న తీర ప్రాంతాలను గుర్తించేందుకు పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ప్రఖ్యాతి గాంచిన శాస్త్రీయ సంస్థల ద్వారా అధ్యయనాలను చేపట్టి,***

*ఆయా తీర ప్రాంతాలను తీవ్రంగా క్షయానికి గురవుతున్న ప్రాంతాలు, మధ్యస్థంగా క్షయానికి గురవుతున్న ప్రాంతాలు, తక్కువగా క్షయానికి గురవుతున్న లేదా స్థిరంగా ఉన్న ప్రాంతాలుగా వర్గీకరిస్తుంది. తీర రేఖలలో మార్పులకు కారణాలను రాష్ట్ర అధికారులు, ప్రభుత్వ విభాగాలు, శాస్త్ర సంస్థలతో కలిసి పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ గుర్తిస్తుంది. నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి రెండు సంవత్సరాలకు మించకుండా నిర్ణీత కాల వ్యవధి లోగా ఇటువంటి క్షయాన్ని తగ్గించేందుకు అవసరమైన చర్యలను చేపడుతుంది. తీవ్రంగా క్షయానికి గురవుతున్న ప్రాంతాలలో అప్పటి వరకు ఎటువంటి పోర్టు ప్రాజెక్టులను అనుమతించరు. తీరరేఖల మార్పులను సూచించే ఈ వర్గీకరణను తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికలలో మ్యాప్ చేయటం జరుగుతుంది.*

x) షాపింగ్, హౌసింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వినోద కార్యక్రమాల వంటి వ్యాపార కార్యకలాపాల నిమిత్తం రిక్లమేషన్

xi) ఇసుక, రాళ్లు, ఇతర పదార్థాల వెలికితీత, క్రిందివి మినహాయించి, –

అ) సిఆర్‌జెడ్ ప్రాంతాల వెలుపల లభ్యం కాని అరుదైన పదార్థాలు

ఆ) చమురు, సహజ వాయువుల అన్వేషణ, వెలికితీత

xii) ***స్థానిక కమ్యూనిటీలు నివాసం ఉంటున్న ప్రాంతాలు మినహా,*** హెచ్‌టిఎల్‌కు 200 మీటర్ల లోపు భూగర్భ జలం వెలికి తీయటం, నిర్మాణ కార్యక్రమాలు చేపట్టటం. 200 – 500 మీటర్ల జోన్‌లో త్రాగు నీరు, పండ్ల తోటల పెంపకం, వ్యవసాయం, ఫిషరీల నిమిత్తం మామూలు బావుల ద్వారా శారీరక శ్రమతో పొందినప్పుడు మాత్రమే అనుమతించటం జరుగుతుంది.

మరే నీటి వనరు అందుబాటులో లేనప్పుడు, భూగర్భ జలాన్ని తోడేందుకు అనుమతిని ఇవ్వటం జరుగుతుంది. అయితే, త్రాగు నీరు, గృహావసరాల నిమిత్తం మామూలు బావులు, చేతి పంపుల ద్వారా శారీరక శ్రమ ద్వారా మాత్రమే నీటిని తోడాలి. సముద్రం, అఖాతం, సముద్ర సంగమ ప్రాంతాలలో హెచ్‌టిఎల్ నుంచి 50 మీటర్ల నుంచి 200 మీటర్ల దూరంలోను, నదులు, క్రీక్‌లు, బ్యాక్ వాటర్స్ విషయంలో హెచ్‌టిఎల్ నుంచి 200 మీటర్ల లోపు లేదా సిఆర్‌జెడ్, వీటిలో ఏది తక్కువ అయితే అది, నియంత్రణలకు లోబడి అవసరం మేరకు సముద్రపు నీరు చొచ్చుకు వస్తున్న ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పాలిత ప్రాంత పాలనా యంత్రాంగం అనుమతి ఇవ్వటం జరుగుతుంది.

xiii) నోటిఫికేషన్‌లోని 8 వ పేరాలో పేర్కొన్నవి మినహాయించి సిఆర్‌జెడ్-I లో నిర్మాణ కార్యక్రమాలు

xiv) శుద్ధి చేసిన ఉద్గారాలు, వ్యర్థ జలాలను సముద్రంలోకి వదలేందుకు సదుపాయాలు, శీతలీకరణ నిమిత్తం సముద్రపు నీటిని తీసుకు వెళ్లటం, చమురు, గ్యాస్, ఇదే తరహా పైప్‌లైన్లు, నోటిఫికేషన్ క్రింద అనుమతించిన కార్యక్రమాలకు అవసరమైన సదుపాయాల మినహా ఎల్‌టిఎల్, హెచ్‌టిఎల్ ల మధ్య నిర్మాణ కార్యక్రమాలు

xv) నోటిఫికేషన్‌లో అనుమతించినవి మినహా ఇసుక దిబ్బలు, కొండలు మార్పు చేయటం, సౌందర్యీకరణ, వినోదం నిమిత్తం లాండ్‌స్కేప్‌తో సహా సహజ లక్షణాలలో మార్పులు తీసుకు రావటం

4. ***సిఆర్‌జెడ్ ప్రాంతంలో అనుమతించదగిన కార్యక్రమాల నియంత్రణ***

4.1 ***అనుమతించిన కార్యక్రమాలకు సంబంధించిన నియంత్రణలు*** – పేరాగ్రాఫ్ –3 లో నిషేధించిన కార్యక్రమాలు మినహా ఇతర కార్యక్రమాలను క్రింద విధంగా నియంత్రించటం జరుగుతుంది.

i) వాటర్ ఫ్రంట్ లేదా ఫోర్‌షోర్ సదుపాయాలు అవసరమైన కార్యక్రమాలకు మాత్రమే సిఆర్‌జెడ్‌లో క్లియరెన్స్ ఇవ్వటం జరుగుతుంది. ***అయితే నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రాజెక్టులు పర్యావరణ ప్రభావాల అంచనా EIA నోటిఫికేషన్, 2006 (ఎస్.ఓ 1533 తేదీ 14.9.2006) పరిధి లోకి వచ్చినపుడు సంబంధిత రాష్ట్ర / కేంద్ర పాలిత తీర ప్రాంత నిర్వహణ అథారిటీ (సిజెడ్ఎంఎ) సిఫార్సుల మేరకు EIA నోటిఫికేషన్ క్రింద క్లియరెన్స్ మాత్రం అవసరం అవుతుంది.***

ii) భారత ప్రభుత్వ పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ నుంచి క్రింది కార్యకలాపాల నిమిత్తం క్లియరెన్స్ అవసరం –

అ) అణు శక్తి శాఖ ప్రాజెక్టుల కార్యక్రమాలకు అవసరమైన నిర్మాణాలు లేదా స్లిప్ వేస్, జెట్టీలు, వార్ఫ్‌లు, క్వేల వంటి ఫోర్‌షోర్ సదుపాయాలు అవసరమైన డిఫెన్స్ కార్యక్రమాలు; డిఫెన్స్ ప్రాజెక్టులలో వర్గీకరించిన ఆపరేషనల్ కాంపోనెంట్‌లు మినహా. ***మంత్రిత్వ శాఖ నోటిఫై చేసిన ప్రకారం ఇటువంటి ప్రాజెక్టులకు ప్రత్యేకమైన విధానాలను అనుసరించటం జరుగుతుంది.*** నివాస భవనాలు, కార్యాలయ భవనాలు, ఆసుపత్రుల కాంప్లెక్స్‌లు, వర్క్‌షాప్‌ల వంటివి సాధారణంగా ఆపరేషనల్ అవసరాల నిర్వచనం పరిధి లోకి రావు కనుక సాధారణంగా వీటికి సిఆర్‌జెడ్‌లో అనుమతి ఉండదు.

ఆ) నిర్మాణాలు, లేదా ఆపరేషన్‌లను ప్రారంభించేందుకు ఇచ్చిన క్లియరెన్స్ అయిదు సంవత్సరాల కాల వ్యవధి వరకు వర్తిస్తుంది.

ఇ) పోర్టులు, హార్బర్లు, జెట్టీలు, వార్ఫ్‌లు, క్వేలు, స్లిప్ వేస్ నిర్మాణం, ఆపరేషన్

ఈ) ***బ్రేక్ వాటర్స్, గ్రోయన్‌లు, క్షయం నివారణ చర్యల నిర్మాణం,*** ఆపరేషన్

ఉ) లైట్ హౌస్‌ల నిర్మాణం, నిర్వహణ

ఊ) పైప్‌లైన్‌ల ఏర్పాటు, కన్వేయింగ్ వ్యవస్థల ఏర్పాటు, ట్రాన్స్‌మిషన్ లైన్‌ల ఏర్పాటు

ఎ) చమురు, సహజ వాయువుల అన్వేషణ, వెలికితీత, సంబంధిత కార్యక్రమాలు, సదుపాయాలు

iii) ఫోర్‌షోర్‌లో ముడి పదార్థాల రవాణా సదుపాయాలు, కూలింగ్ వాటర్ ఇన్‌టేక్ సదుపాయాలు, శుద్ధి చేసిన వ్యర్థ జలాలు, థర్మల్ పవర్ ప్లాంట్‌ల నుంచి వచ్చే కూలింగ్ వాటర్

iv) నోటిఫికేషన్‌లోని పేరాగ్రాఫ్ 8 లో పేర్కొన్న ప్రకారం తీర నియంత్రణ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణ పథకాలు

v) అరుదుగా లభించే ఖనిజాల మైనింగ్

vi) భారత ప్రభుత్వ పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖ నుంచి ఒకసారి అనుమతి పొందేలా ప్రత్యేక ఆర్థిక మండళ్లలో ఎస్ఇజెడ్ మాస్టర్ ప్లాన్ ప్రకారం ఎస్ఇజెడ్‌లలో పేర్కొన్న కార్యక్రమాలు, సదుపాయాలు. తీర ప్రాంత నియంత్రణ (సిఆర్‌జడ్) పరిధిలో ప్రత్యేక ప్రాజెక్టుల పంపిణీ, ఇందు నిమిత్తం అవసరమైన ఇతర సమాచారం

vii) సాంప్రదాయేతర శక్తి వనరుల ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసే సదుపాయాలు, డీశాలినేషన్ ప్లాంట్‌లు, వాతావరణ రాడార్‌ల సదుపాయాలు

viii) భవనాలు కూల్చివేయడానికి, పున:నిర్మించడానికి, (ఎ) పురాతత్వ, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన కట్టడాలు/భవనాలు, (బి) వారసత్వ భవనాలు, ప్రజలు వినియోగిస్తున్న భవనాలు. ప్రార్థనాలయాలు, విద్యాలయాలు, వైద్యాలయాలు, సాంస్కృతిక కార్యకలాపాల భవనాలు ప్రజలు వినియోగిస్తున్న భవనాల క్రిందికి వస్తాయి.

ix) ***20,000 చదరపు మీటర్ల విస్తీర్ణానికి మించిన అన్ని నిర్మాణ, టౌన్ షిప్ ప్రాజెక్టులను ఇఐఎ నోటిఫికేషన్, 2006 క్రింద అనుమతించటం జరుగుతుంది. 20,000 చదరపు మీటర్ల విస్తీర్ణానికంటే తక్కువగా ఉన్న ప్రాజెక్టులకు సంబంధిత ప్రణాళిక అధికారులు సంబంధిత తీర ప్రాంత నిర్వహణ అథారిటీ (సిజెడ్ఎంఎ) సిఫార్సులకు లోబడి అనుమతి ఇస్తారు.***

4.2 అనుమతించిన కార్యక్రమాల క్లియరెన్స్ విధానం : -

ఈ నోటిఫికేషన్ పరిధి లోకి వచ్చే అన్ని ప్రాజెక్టులకు క్రింది విధానాల ప్రకారం క్లియరెన్స్ లభిస్తుంది.

*i)* సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ నుంచి ముందస్తు క్లియరెన్స్ కోరుతూ సంబంధిత సిజెడ్ఎంఎకు ప్రాజెక్టు అధికారులు క్రింది దరఖాస్తును సమర్పించాలి.

ఎ) ఫారం - *1* (నోటిఫికేషన్ లోని అనుబంధం - *4*)

బి) సముద్ర, భూ ప్రాంత ఇఐఎలతో సహా రాపిడ్ ఇఐఎ నివేదిక. ఎప్పటికప్పుడు పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ జారీ చేసే మార్గదర్శకాలకు లోబడి పోర్టు, ఫోర్‌షోర్ ప్రాజెక్టులకు సమగ్రమైన ఇఐఎ.

సి) విపత్తుల నిర్వహణ నివేదిక, రిస్క్ నిర్వహణ నివేదిక

డి) అధీకృత ఏజెన్సీ (*1:4000* స్కేలు) డీమార్కేట్ చేసిన హెచ్‌టిఎల్, ఎల్‌టిఎల్‌లను సూచించే సిఆర్‌జెడ్ మాప్

ఇ) పైన డి లో సూచించిన మ్యాప్‌పై సూపర్ ఇంపోజ్ చేసిన ప్రాజెక్ట్ లేఅవుట్

ఎఫ్) సిఆర్‌జెడ్ మ్యాప్‌లో ప్రాజెక్టు చుట్టూ *7* కిలో మీటర్ల వ్యాసార్థంలో ఉన్న ప్రాంతాన్ని కూడా చూపాలి. సిఆర్‌జెడ్ మ్యాప్‌లో సిఆర్‌జెడ్-*I, II, III, IV* ప్రాంతాలను సూచించాలి.

జి) ఉద్గారాలు, ఘన రూప వ్యర్థాలు, మురికి నీరు వంటివి వెలువడే ప్రాజెక్టులకు సంబంధిత కాలుష్య నివారణ మండలి / కమిటీ నుంచి నిరభ్యంతర ధృవీకరణ పత్రం

*ii)* సంబంధిత సిజెడ్ఎంఎ ఈ డాక్యుమెంట్లను సిజెడ్ఎంపి, సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ల ఆధారంగా పరిశీలించి ఆయా పత్రాలు అందిన నాటి నుంచి నలభై అయిదు రోజుల లోపుగా సిఫార్సులను క్రింద సూచించిన వారికి తెలియజేయాలి.

ఎ) ఇఐఎ నోటిఫికేషన్, *2006* పరిధి లోకి ప్రాజెక్టు వస్తే, ఎస్ఇఎసి లేదా ఇఎసి లకు

బి) సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ పరిధి లోకి ప్రాజెక్టు వస్తే, పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ లేదా రాష్ట్ర ప్రభుత్వాలకు

*iii)* సంబంధిత సిజెడ్ఎంఎ సిఫార్సుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం లేదా పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ అరవై రోజుల లోగా క్లియరెన్స్ ఇవ్వాలి

*iv)* ప్రాజెక్టు వర్తింపు

సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ క్రింద ప్రాజెక్టులకు లభించిన క్లియరెన్స్, క్లియరెన్స్ ఇచ్చిన నాటి నుంచి అయిదు సంవత్సరాల వరకు వర్తిస్తుంది.

*v)* క్లియరెన్స్ తర్వాత పర్యవేక్షణ

ఎ) పర్యావరణ అనుమతుల జారీ నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రాజెక్టు మేనేజ్‌మెంట్

అర్ధ సంవత్సర నివేదికల హార్డ్ కాపీలను, సాఫ్ట్ కాపీలను సంబంధిత నియంత్రణాధికారులకు ప్రతి క్యాలండర్ సంవత్సరం 1 జూన్ న మరియు 1 డిసెంబర్ న అందజేయాలి.

బి) ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సమర్పించిన అర్ధ వార్షిక నివేదికలు పబ్లిక్ డాక్యుమెంట్లుగా పరిగణించటం జరుగుతుంది. సంబంధిత నియంత్రణాధికారులకు దరఖాస్తు చేసిన వ్యక్తులకు ఈ నివేదికల కాపీలను ఇవ్వాలి. తాజా నివేదికలను సంబంధిత నియంత్రణాధికార సంస్థ వెబ్‌సైట్‌లో కూడా ఉంచటం జరుగుతుంది.

vi) క్లియరెన్స్ ప్రక్రియలలో పారదర్శకత

ఎ) సిజెడ్ఎంఎల కార్యక్రమాలలో పారదర్శకతను పెంచేందుకు ప్రత్యేకంగా సిజెడ్ఎంఎ వెబ్‌సైట్‌ను ప్రారంభించి అజెండాలు, మినట్‌లు, తీసుకున్న నిర్ణయాలు, క్లియరెన్స్ లేఖలు, ఉల్లంఘనలు, తీసుకున్న చర్యలు, కోర్టు కేసుల వివరాలు, సిజెడ్ఎంపిల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలి.

5. తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికల తయారీ (సిజెడ్ఎంపిలు)

సంబంధిత రాష్ట్ర / కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలతో, సంబంధిత భాగస్వాములతో సంప్రదింపులు జరుపుతూ పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సస్టయినబుల్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐఎస్‌సిజెడ్ఎం) తో సహా ప్రఖ్యాత జాతీయ శాస్త్రీయ సంస్థల సహకారంతో సిజెడ్ఎంపిలను సిద్ధం చేయించే బాధ్యత పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖపై ఉంది. సిజెడ్ఎంపిల తయారీకి అవసరమైన సాంకేతిక, ఆర్థిక మద్దతును పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ అందజేస్తుంది.

5.1 (i) ప్రమాద మ్యాపింగ్ – దేశం లోని తీర రేఖ పొడవునా పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా ప్రమాద రేఖను మ్యాపింగ్ చేయిస్తుంది. ఆటుపోట్లు, అలలు, రానున్న యాభై / వంద సంవత్సరాల కాలంలో సముద్ర మట్టం పెరుగుదల, తీర రేఖలో సంభవిస్తున్న మార్పులను పరిగణన లోకి తీసుకొంటూ ప్రమాద రేఖ (హజార్డ్ లైన్)ను నిర్ణయించటం జరుగుతుంది. తీర రేఖకు సంబంధించిన కాంటూర్ మ్యాపింగ్‌ను హెచ్‌టిఎల్ నుంచి 7 కిలో మీటర్ల దూరం వరకు 0.5 మీటర్ల వ్యవధితో చేయటం జరుగుతుంది. గత శాటిలైట్ చిత్రాలు, ఇప్పటి తాజా శాటిలైట్ చిత్రాల చారిత్రిక సమాచారం ఆధారంగా తీర రేఖలో మార్పులను గుర్తించటం జరుగుతుంది. హాని రేఖ మ్యాపింగ్‌ను మాక్రో స్కేలు భూమి వినియోగ ప్రణాళికల నిమిత్తం 1 : 25, 000 తోను, స్థానిక స్థాయి మ్యాపింగ్ నిమిత్తం 1: 10,000 స్కేలుతోను చేయటం జరుగుతుంది.

*ii)* *తీర ప్రాంత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు నోటిఫికేషన్ వెలువడిన సంవత్సరం లోపుగా సిజెడ్ఎంపిలను సిద్ధం చేయాలి. నోటిఫికేషన్ లోని అనుబంధం – 1 లో సూచించిన మార్గదర్శకాల ప్రకారం సిఆర్‌జెడ్ ప్రాంతాలను గుర్తించి, వర్గీకరించాలి. ముసాయిదా సిజెడ్ఎంపిలను సంబంధిత సిజెడ్ఎంఎలకు సమర్పించి, వాటికి భారీ ప్రచారం కల్పించి, పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 లోని విధానాలను అనుసరించి ముసాయిదా సిజెడ్ఎంపిలపై భాగస్వాముల అభిప్రాయాలను ఆహ్వానించాలి. తుదకు రాష్ట్ర/ కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు ఆరు నెలల లోగా తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికలను సిద్ధం చేసి కేంద్ర పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి పొందాలి. సిజెడ్ఎంపిలు అందిన తేదీ నుంచి మూడు నెలల లోగా పరిశీలించి పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ అనుమతి ఇవ్వాలి.*

*iii)* *అనుమతించిన ప్రణాళికలలో పేర్కొన్న ప్రకారం అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నోటిఫికేషన్ లోని నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత పాలనా యంత్రాంగం, స్థానిక సంస్థలు, లేదా సంబంధిత సిజెడ్ఎంఎలు నియంత్రించాలి.*

*iv)* *నోటిఫికేషన్ మరియు అనుమతి పొందిన సిజెడ్ఎంపిలకు అనుగుణంగా సిఆర్‌జెడ్ జోన్‌లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలి.*

*v)* *ఖరారు చేసిన అయిదు సంవత్సరాల తర్వాత సిజెడ్ఎంపిలను సంబంధిత రాష్ట్ర / కేంద్ర పాలిత ప్రభుత్వాల విన్నపం మేరకు పున:సమీక్షించవచ్చు.*

*vi)* *సిఆర్‌జెడ్, 2010 ప్రకారం కొత్త సిజెడ్ఎంపిలను అనుమతించే వరకు తీర ప్రాంత నియంత్రణ నోటిఫికేషన్, 1991 క్రింద అనుమతి పొందిన సిజెడ్ఎంపిలను పాటించాలి.*

*6. నోటిఫికేషన్ అమలు – నోటిఫికేషన్ ఉల్లంఘన చర్యలు క్రింది విధంగా ఉంటాయి.*

***6.1*** *తీర ప్రాంత నియంత్రణ నోటిఫికేషన్, 1991 క్రింద ఉల్లంఘనలు, –*

*ఎ)* *నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి మూడు నెలల లోపుగా సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991 ఉల్లంఘనలను రాష్ట్ర / కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు గుర్తించి పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986కు అనుగుణంగా నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఆరు నెలల లోపుగా తగిన చర్యలు తీసుకోవాలి.*

*బి)* *గుర్తించిన సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991 ఉల్లంఘనలకు సంబంధించి సంబంధిత రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రభుత్వాలు ఈ నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఆరు నెలల లోపుగా చర్యలు తీసుకోవాలి.*

సి) సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991 ఉల్లంఘనలు, తీసుకున్న చర్యల వివరాలను సంబంధిత సిజెడ్ఎంఎ, పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ తీర ప్రాంత నిర్వహణ నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెబ్‌సైట్‌లో ఉంచాలి.

**6.2 సిఆర్‌జెడ్ అమలు**

ఎ) పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ, ఢిల్లీ, సంబంధిత రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంత పర్యావరణ శాఖలు, లేదా సంబంధిత సిఆర్‌జెడ్‌ను పర్యవేక్షించే రాష్ట్ర / కేంద్ర పాలిత ప్రాంత విభాగాలు / ఏజెన్సీలకు సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 2010 ను అమలు చేసే బాధ్యత ఉంటుంది.

బి) సిఆర్‌జెడ్ అమలు, పర్యవేక్షణ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం నేషనల్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌సిజెడ్ఎంఎ)ను, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల సిజెడ్ఎంఎలను 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో రిట్ పిటిషన్ నెం.664 (1993) సుప్రీం కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా నోటిఫై చేస్తుంది.

సి) పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 క్రింద ఏర్పాటైన ఎన్‌సిజెడ్ఎంఎ, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల సిజెడ్ఎంఎలు సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 2010 అమలు, పర్యవేక్షణ బాధ్యతలను వహిస్తాయి.

డి) ఎన్‌సిజెడ్ఎంఎ, ఎస్‌సిజెడ్ఎంఎలకు పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 క్రింద అవసరమైన అధికారాలను ఇస్తూ సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 2010 ఉల్లంఘనలపై చర్య తీసుకొనేలా చేయటం జరుగుతుంది.

ఇ) 6.2 (ఎ), మరియు (బి)లలో సూచించిన ఏజెన్సీలు / అథారిటీలు పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 క్రింద తన అధికారాలు, విధులలో భాగంగా ఏ వ్యక్తికయినా, అధికారికి అయినా, లేదా ఏ అథారిటీకి అయినా ఆదేశాలను జారీ చేయవచ్చు. ఆ ఆదేశాలను ఆయా వ్యక్తులు, అధికారులు లేదా అథారిటీలు తప్పని సరిగా పాటించవలసి ఉంటుంది.

ఎఫ్) పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ, ఎన్‌సిజెడ్ఎంఎ, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల సిజెడ్ఎంఎలు తీర ప్రాంత పర్యావరణానికి తీవ్రమైన హాని కలుగుతుందని భావించినప్పుడు ప్రతిపాదిత ఆదేశాలకు అభ్యంతరాలను దాఖలు చేసే అవకాశాన్ని ఇవ్వనవసరం లేదు. వ్రాతపూర్వకంగా సంబంధిత కారణాలను నమోదు చేసి, అట్టి అవకాశం ఇవ్వకుండానే ఆదేశాలను జారీ చేయవచ్చు.

**7. సిఆర్‌జెడ్ వర్గీకరణ**

*i) తీర ప్రాంతాలను, సముద్ర జలాలను సంరక్షించేందుకు సిఆర్‌జెడ్ ప్రాంతాలను క్రింది విధంగా వర్గీకరించటం జరిగింది.*

*I) సిఆర్‌జెడ్-I*

*A. తీర ప్రాంతాల పటిష్టతలో కీలక పాత్ర పోషించే జియోమార్ఫోలాజికల్ లక్షణాలతో జీవావరణపరంగా సున్నితమైన ప్రాంతాలు. సిఆర్‌జెడ్ – 1 లో క్రిందివి ఉంటాయి.*

*ఎ) మడ అడవులు. ఒకవేళ మడ అడవుల విస్తీర్ణం 1000 చదరపు కిలో మీటర్లకు మించితే, 50 మీటర్ల బఫర్ ప్రాంతాన్ని ఇవ్వటం జరుగుతుంది.*

*బి) కోరల్స్, కోరల్ రీఫ్స్, వాటితో ముడిపడి వున్న జీవ వైవిధ్యం*

*సి) ఇసుక దిబ్బలు*

*డి) జైవికంగా చురుకుగా ఉన్న మడ్‌ఫ్లాట్‌లు*

*ఇ) జాతీయ వనాలు, మెరైన్ పార్కులు, అభయారణ్యాలు, రిజర్వ్ అడవులు, వన్యప్రాణి ఆవాసాలు, వన్య ప్రాణి (సంరక్షణ) చట్టం, 1972 (53 ఆఫ్ 1972), అటవీ (సంరక్షణ) చట్టం, 1980 (69 ఆఫ్ 1980) లేదా పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 (29 ఆఫ్ 1986) ల క్రింద ఉండే ఇతర రక్షిత ప్రాంతాలు; బయోస్ఫియర్ రిజర్వ్‌లతో సహా*

*ఎఫ్) ఉప్పు నీటి కయ్యలు*

*జి) తాబేళ్లు గుడ్లు పెట్టే ప్రాంతాలు*

*హెచ్) హార్స్ షూ క్రాబ్ ఆవాసాలు*

*ఐ) సీగ్రాస్ బెడ్స్*

*జె) పక్షులు గుడ్లు పెట్టే ప్రాంతాలు*

*కె) పురాతత్వ, వారసత్వ సంపద ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలు, నిర్మాణాలు*

బి. లో టైడ్ లైన్, హై టైడ్ లైన్‌ల మధ్య ఉన్న ప్రాంతాలు

*సి. సముద్ర మట్టం పెరగటం వలన మునిగిపోయే ప్రమాదంలో ఉన్న ప్రాంతాలు*

II. సిఆర్‌జెడ్-II

తీర రేఖ వరకు లేదా అతి సమీపం వరకు అభివృద్ధి చెందిన ప్రాంతాలు. మునిసిపాలిటీ పరిధి లోకి వచ్చిన ప్రాంతాలు, చట్ట పరంగా గుర్తించిన పట్టణ ప్రాంతాల పరిధి లోకి వచ్చే, గణనీయంగా

నిర్మాణాలు ఉన్న, డ్రైనేజీ, అప్రోచ్ రోడ్లు, నీటి సరఫరా, సీవరేజి మెయిన్స్ వంటి ఇతర మౌలిక సదుపాయాలను కలిగి ఉన్న ప్రాంతాలు అభివృద్ధి చెందిన ప్రాంతాలవుతాయి.

III. సిఆర్‌జెడ్-III

కేటగరీ – 1, కేటగరీ – 2 లకు చెందని తక్కువగా మార్పులకు లోనయిన ప్రాంతాలు. గ్రామీణ ప్రాంతాల లోని తీర ప్రాంతాలు (అభివృద్ధి చెందిన, చెందని), చెప్పుకోదగిన రీతిలో నిర్మాణాలు లేని చట్టపరంగా పట్టణ ప్రాంతాలుగా గుర్తింపు పొందిన మున్సిపాలిటీ పరిధి లోనికి వచ్చే ప్రాంతాలు.

**IV.** ***సిఆర్‌జెడ్-IV***

***ఎ)*** ***హై టైడ్ లైన్ నుంచి సముద్రం వైపునకు 12 నాటికల్ మైళ్ల దూరం వరకు ఉన్న ప్రాంతం.***

***బి)*** ***ఆటుపోట్ల ప్రభావానికి గురయ్యే జలాశయాల లోని నీటి వైశాల్యంతో కూడినది. సముద్రం వద్ద జలాశయపు ప్రారంభం నుంచి ఆటుపోటు ప్రభావం (సంవత్సరంలో పొడి ఋతువులో వేయికి అయిదు భాగాల చొప్పున కొలిచే పద్ధతిన) ఉన్నంత వరకు ప్రాంతం.***

*v)* ***ప్రత్యేకంగా పరిగణించవలసిన ప్రాంతాలు***

***ఎ)*** ***మహారాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసిన గ్రేటర్ ముంబాయి, నవీ ముంబాయి మున్సిపాలిటీల పరిధి లోకి వచ్చే సిఆర్‌జెడ్ ప్రాంతం***

***బి)*** ***బ్యాక్ వాటర్స్, బ్యాక్ వాటర్ ఐలాండ్‌లతో సహా ఒకేరళ లోని సిఆర్‌జెడ్ ప్రాంతాలు***

***సి)*** ***పశ్చిమ బెంగాల్ లోని సుందర్‌బన్‌లు***

***డి)*** ***గోవా లోని సిఆర్‌జెడ్ ప్రాంతాలు***

8. కార్యక్రమాల నియంత్రణకు నియమాలు, –

i) ***హజార్డ్ జోన్ లోనికి వచ్చే ప్రతిపాదిత ప్రాజెక్టులకు అవసరమైన భద్రతా చర్యలను చేపట్టేలా చేయాలి***

ii) వేర్వేరు సిఆర్‌జెడ్ విభాగాలలో అభివృద్ధి లేదా నిర్మాణ కార్యక్రమాలను రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల లోని సంబంధిత అథారిటీలు క్రింది నియమాలకు అనుగుణంగా నియంత్రించాలి.

I. సిఆర్‌జెడ్-I

i) సిఆర్‌జెడ్-II లో క్రిందివి మినహా ఏ కొత్త నిర్మాణానికీ అనుమతి ఉండదు.

ఎ) అణు శక్తి విభాగానికి సంబంధించిన ప్రాజెక్టులు

బి) పైప్‌లైన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్‌లతో సహా కన్వేయింగ్ వ్యవస్థలు

సి) సిఆర్‌జెడ్-I లో అనుమతించే కార్యక్రమాలకు అవసరమైన సదుపాయాలు

డి) భారతీయ వాతావరణ శాఖ తుఫాను కదలికలను తెలుసుకొనేందుకు, పర్యవేక్షించేందుకు వీలుగా వాతావరణ రాడార్‌లను ఏర్పాటు చేయటం

ఇ) ఎల్‌టిఎల్, హెచ్‌టిఎల్‌ల మధ్య అలల ప్రవాహానికి అడ్డంకి కాకుండా ట్రాన్స్ హార్బర్ సీ లింక్, స్టిల్ట్‌లు, లేదా పిల్లర్‌లపై రోడ్ల నిర్మాణం

ఎఫ్) నవీ ముంబాయిలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టు అభివృద్ధి, సంబంధిత కార్యక్రమాలు

ii) ఎల్‌టిఎల్, హెచ్‌టిఎల్ ల మధ్య జీవావరణ పరంగా సున్నితం కాని, ప్రాధాన్యత లేని ప్రాంతాలు ఉన్నప్పుడు క్రింది వాటిని అనుమతించవచ్చు.

ఎ) సహజ వాయువు అన్వేషణ, వెలికితీత

బి) పేరాగ్రాఫ్ 2 లో సూచించిన కార్యక్రమాలు

సి) బయోస్ఫియర్ రిజర్వ్‌ల లోపల నివసిస్తున్న వారికి అవసరమైన డిస్పెన్సరీల నిర్మాణం, పాఠశాలలు, పబ్లిక్ రెయిన్ షెల్టర్, కమ్యూనిటీ టాయ్‌లెట్లు, బ్రిడ్జిలు, రోడ్లు, జెట్టీలు, నీటి సరఫరా, డ్రైనేజీ, మురికి నీటి కాల్వల వంటి వాటిని సంబంధిత సిజెడ్‌ఎంఎ నుంచి అనుమతి పొందిన తర్వాత అనుమతించవచ్చు. ***హజార్డ్ జోన్ లోనికి వచ్చే ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలను తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలి.***

డి) సముద్రపు నీటిని సూర్యరశ్మితో ఆవిరి చేయటం ద్వారా ఉప్పును తయారు చేయటం

ఇ) డీశాలినేషన్ ప్లాంట్‌లు

ఎఫ్) ఖాద్య తైలాలు, ఎరువులు, ఆహార ధాన్యాల వంటి హానికరం కాని రవాణా వస్తువులను నోటిఫైడ్ పోర్టులలో నిల్వ చేయటం

జి) అలల ప్రవాహానికి అడ్డంకి కాకుండా ట్రాన్స్ హార్బర్ సీ లింక్, స్టిల్ట్‌లు, లేదా పిల్లర్‌లపై రోడ్ల నిర్మాణం

II. సిఆర్‌జెడ్-II

i) ఉన్న రహదారుల నుంచి (లేదా ఆ ప్రాంతపు అనుమతి పొందిన సిజెడ్‌ఎంపి లోని ప్రతిపాదిత రహదారులు) భూభాగం వైపునకు మాత్రమే భవనాలను అనుమతించటం జరుగుతుంది. లేదా అప్పటికే ఉన్న అధీకృత నిర్మాణాల నుంచి భూభాగం వైపునకు

లేదా ఉంటే, *ప్రమాద రేఖ నుంచి భూభాగం వైపునకు అనుమతించటం జరుగుతుంది.* ***అప్పటికే ఉన్న, లేదా ప్రతిపాదిత రహదారులు*** లేదా అధీకృత నిర్మాణాల నుంచి భూభాగం వైపునకు భవనాలను అనుమతించినా, అవి అమలులో ఉన్న స్థానిక పట్టణ, లేదా దేశ ప్రణాళికా నియంత్రణలకు లోబడి, ***అప్పటికే అమలులో ఉన్న (19.2.1991 నాటికి) ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ / ఫ్లోర్ ఏరియా రేషియోకు అనుగుణంగా ఉండాలి.***

అప్పటికే ఉన్న రోడ్ల నుంచి సముద్రం వైపునకు నిర్మించిన కొత్త రోడ్ల నుంచి భూభాగం వైపునకు (అనుమతి పొందిన సిజెడ్ఎంపిలో ప్రతిపాదించినవి మినహా) భవనాలను నిర్మించేందుకు అనుమతిని ఇవ్వటం జరగదు.

అప్పటికే ఉన్న రోడ్లు, అధీకృత నిర్మాణాలు, అనుమతి పొందిన సిజెడ్ఎంపి లోని ప్రతిపాదిత రహదారులు, కొత్త రహదారులను ఆధారంగా చేసుకొని భవనాలకు సంబంధించి పైన పేర్కొన్న నియంత్రణలు రాష్ట్ర పట్టణ అభివృద్ధి సంస్థలు దశల వారీగా చేపట్టే ఇళ్ల నిర్మాణ పథకాలకు వర్తించవు. అయితే కనీసం ఒక దశను 19.2.1991 కంటే ముందు ప్రారంభించి ఉండాలి. అవసరమైన అన్ని అనుమతులను రాష్ట్ర, స్థానిక అథారిటీల నుంచి 19 ఫిబ్రవరి 1991 కంటే ముందే పొంది ఉండాలి. వీటన్నిటికీ సంబంధించి ఆయా సందర్భాలను బట్టి కేంద్ర పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ నుంచి ప్రత్యేక అనుమతి అవసరం.

ii) ఉన్న ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ / ఫ్లోర్ ఏరియా రేషియా నియమాలకు అనుగుణంగా, ప్రస్తుత వినియోగంలో ఏ విధమయిన మార్పులు లేనప్పుడు అధీకృత భవనాల పునర్నిర్మాణాన్ని అనుమతించవచ్చు.

iii) సమీపం లోని లాండ్‌స్కేప్, స్థానిక భవన నిర్మాణ శైలికి అనుగుణంగా భవనాల డిజైన్, నిర్మాణం ఉండాలి.

iv) నోటిఫికేషన్‌కు జత చేసిన అనుబంధం – 2 లో పేర్కొన్న ప్రకారం పెట్రోలియం ఉత్పత్తులు, లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్‌ల స్వీకరణ, నిల్వలకు, లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్ రీగ్యాసిఫికేషన్ సదుపాయాలను పేరా 2 (2)లో పేర్కొన్న ప్రకారం ఇవ్వవచ్చు.

v) డీశాలినేషన్ ప్లాంట్‌లు, ***అనుబంధ సదుపాయాలు***

vi) నోటిఫై చేసిన పోర్టులలో ఖాద్య తైలాలు, ఎరువులు, ఆహార ధాన్యాల వంటి హానికరం కాని కార్గో నిల్వ

vii) సాంప్రదాయేతర శక్తి వనరుల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సదుపాయాలు, సంబంధిత సదుపాయాలు

III. సిఆర్‌జెడ్-III

ఎ. హెచ్‌టిఎల్ నుంచి భూభాగం వైపునకు 200 మీటర్ల దూరం వరకు ప్రాంతాన్ని 'అభివృద్ధి చేయకూడని ప్రాంతం' గా ప్రకటించాలి.

i) నోటిఫై చేసిన పోర్టుల పరిధిలో ఉన్న ప్రాంతానికి, లేదా నోటిఫై చేసిన ప్రత్యేక ఆర్థిక మండళ్ల ప్రాంతానికి 'అభివృద్ధి చేయకూడని ప్రాంతం' వర్తించదు.

ii) ఈ జోన్‌లో ఏ విధమైన నిర్మాణాలను అనుమతించటం జరగదు. కేవలం అధీకృత నిర్మాణాల రిపేర్లు, **పునర్నిర్మాణాన్ని** అప్పటికే ఉన్న ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్, సాంద్రత, ప్లింత్ వైశాల్యాలకు మించకుండా నోటిఫికేషన్‌లో అనుమతించదగిన కార్యక్రమాల నిమిత్తం అనుమతించవచ్చు.

iv) అయితే, క్రింది వినియోగదారులు / కార్యక్రమాలను ఈ జోన్‌లో అనుమతించటం జరుగుతుంది : వ్యవసాయం, పండ్ల తోటల పెంపకం, తోటలు, పచ్చిక మైదానాలు, ఉద్యాన వనాలు, క్రీడా స్థలాలు, అడవులు

v) అణు శక్తి విభాగానికి చెందిన ప్రాజెక్టులు

vi) అరుదుగా లభించే ఖనిజాల మైనింగ్

vii) సముద్రపు నీటి నుంచి ఉప్పు తయారీ

viii) పెట్రోలియం ఉత్పత్తులు, లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్‌ల స్వీకరణ, నిల్వలకు సదుపాయాలను అనుబంధం – 2లో పేర్కొన్న ప్రకారం ఇవ్వవచ్చు.

ix) పేరా –2(ii) లో పేర్కొన్న నిబంధనల ప్రకారం లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్ రీగ్యాసిఫికేషన్ కొరకు సదుపాయాలను అనుమతించవచ్చు

x) సాంప్రదాయేతర శక్తి వనరుల నుంచి విద్యుదుత్పాదనకు సదుపాయాలు

xi) డీశాలినైజేషన్ ప్లాంట్‌ల ఏర్పాటు, అనుబంధ సదుపాయాలు

xii) వాతావరణ రాడార్లు

xiii) డిస్పెన్సరీలు, పాఠశాలలు, పబ్లిక్ రెయిన్ షెల్టర్లు, కమ్యూనిటీ టాయ్‌లెట్లు, బ్రిడ్జిలు, రహదారులు, జెట్టీలు, నీటి సరఫరాకు సదుపాయాల ఏర్పాటు, డ్రైనేజీ, సివరేజీ వంటి స్థానిక ప్రజలకు అవసరమైన సదుపాయాలను ఆయా సందర్భాలననుసరించి కేంద్ర ప్రభుత్వం లేదా సిజెడ్ఎంఎ అనుమతిని ఇవ్వవచ్చు.

xiv) ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీటి శుద్ధి, తొలగింపుల నిమిత్తం యూనిట్ల నిర్మాణాన్ని సంబంధిత కాలుష్య నివారణ బోర్డులు / కమిటీల అనుమతితో చేపట్టవచ్చు.

xv) ***స్థానిక జాలర్ల కమ్యూనిటీలకు అవసరమైన చేపలను ఎండబెట్టే యార్డులు, వేలం హాళ్లు, వలలను బాగు చేసే యార్డులు, సాంప్రదాయ బోట్ల నిర్మాణ యార్డులు, ఐస్ క్రషింగ్ యూనిట్‌లు, చేపల క్యూరింగ్ సదుపాయాల వంటివి.***

బి) 200 మీటర్ల నుంచి 500 మీటర్ల వరకు ఉన్న ప్రాంతం

i) హెచ్‌టిఎల్ నుంచి 200 మరియు 500 మీటర్ల మధ్య ఖాళీ ప్లాట్ అభివృద్ధి సిఆర్‌జెడ్-III క్రింద డిజిగ్నేటెడ్ ప్రాంతం (అనుబంధం – 3 లో పేర్కొన్న మార్గదర్శకాలను అనుసరించి యాత్రికులు / సందర్శకులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు హోటళ్లు, బీచ్ రిసార్టులను నిర్మించేందుకు పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నుంచి ముందస్తు అనుమతి అవసరం)

ii) పెట్రోలియం ఉత్పత్తులు, లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్‌ల స్వీకరణ, నిల్వలకు సదుపాయాలను అనుబంధం – 2లో పేర్కొన్న ప్రకారం ఇవ్వవచ్చు.

iii) పేరా –2(ii) లో పేర్కొన్న నిబంధనల ప్రకారం లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్ రీగ్యాసిఫికేషన్ కొరకు సదుపాయాలను అనుమతించవచ్చు

iv) ఖాద్య తైలాలు, ఎరువులు, ఆహార ధాన్యాల వంటి హానికరం కాని కార్గోను నోటిఫై చేసిన పోర్టులలో నిల్వ చేయటం.

v) డీశాలినైజేషన్ ప్లాంట్‌ల ఏర్పాటు, ***అనుబంధ సదుపాయాలు***

vi) సాంప్రదాయేతర శక్తి వనరుల నుంచి విద్యుదుత్పాదనకు సదుపాయాలు

vii) నివాస గృహాల నిర్మాణం / పునర్నిర్మాణాన్ని సాంప్రదాయ హక్కులు, అప్పటికే ఉన్న జాలర్ల గ్రామాలలో అనుమతించటం జరుగుతుంది. అప్పటికే ఉన్న నివాస గృహాల సంఖ్యకు రెట్టింపు సంఖ్యకు దాటకుండా నిర్మాణం / పునర్నిర్మాణాన్ని అనుమతిస్తారు. అన్ని అంతస్తులలో కలిపి విస్తీర్ణం ప్లాటు పరిమాణంకు 33 శాతాన్ని మించకూడదు. మొత్తం నిర్మాణం ఎత్తు 9 మీటర్లను దాటకూడదు. నిర్మాణం రెండు అంతస్తులకు (గ్రౌండ్+ ఒక అంతస్తు) మించకూడదు.

viii) నోటిఫికేషన్ క్రింద అనుమతించిన కార్యక్రమాలు, ఆ కార్యక్రమాలకు అవసరమైన సదుపాయాలకు సంబంధించిన నిర్మాణాలకు అనుమతి ఉంటుంది.

ix) రాష్ట్ర ప్రభుత్వం / కేంద్ర పాలిత ప్రాంత పాలనా యంత్రాంగం నిర్దేశించిన అథారిటీ పబ్లిక్ రెయిన్ షెల్టర్లు, కమ్యూనిటీ టాయ్‌లెట్లు, నీటి సరఫరా, డ్రైనేజీ, సీవరేజీ, రోడ్లు, బ్రిడ్జిల వంటి వాటి నిర్మాణానికి అనుమతి ఇవ్వవచ్చు. ఆయా పంచాయతీలలో అత్యధిక భాగం సిఆర్‌జెడ్ పరిధి లోకి వచ్చి, సదుపాయాల నిర్మాణాల నిమిత్తం మరే ప్రాంతమూ అందుబాటులో లేకపోతే, పాఠశాలలు, డిస్పెన్సరీల వంటి వాటి నిర్మాణానికి కూడా ఇదే అథారిటీ అనుమతి ఇవ్వవచ్చు.

x) పైన పేర్కొన్న vii, viii, ix లను పరిగణన లోకి తీసుకొంటూ అప్పటికే ఉన్న అధీకృత భవనాల పునర్నిర్మాణం, మార్పుచేర్పులకు అనుమతి ఇవ్వవచ్చు.

xi) నోటిఫై చేసిన ప్రత్యేక ఆర్థిక మండళ్లలో కాలుష్యం కలిగించని పరిశ్రమలైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇతర సేవా పరిశ్రమల నిర్మాణం, డీశాలినేషన్ ప్లాంట్‌లు, బీచ్ రిసార్టులు, సంబంధిత వినోద సదుపాయాల వంటి ప్రత్యేక ఆర్థిక మండళ్ల ప్రోత్సాహానికి అవసరమైన నిర్మాణాలను ఎస్ఇజెడ్ అథారిటీ మాస్టర్ ప్లాన్‌లో అనుమతి పొందిన ప్రకారం అనుమతించవచ్చు.

xii) నవీ ముంబాయిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అభివృద్ధి

***IV సిఆర్‌జెడ్-IV ప్రాంతాలలో –,***

***(ఎ) శుద్ధి చేయని మురికి నీరు, ఉద్గారాలు, ఘన వ్యర్థాలను వదిలేందుకు/గుమ్మరించేందుకు అనుమతి లేదు. నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి సంవత్సరం లోపుగా నగరం నుంచి వెలువడుతున్న మురికి నీటి శుద్ధికి సమగ్రమైన ప్రణాళికలను రూపొందించాలి. ఆ తర్వాత రెండు సంవత్సరాల లోపు ఈ ప్రణాళికలను అమలు చేయాలి.***

***(బి) స్థానిక కమ్యూనిటీలు చేపలు పట్టటం, ఇతర సంబంధిత కార్యక్రమాలపై ఏ విధమైన ఆంక్షలు ఉండవు.***

***V. ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవలసిన అంశాలు***

***I గ్రేటర్ ముంబాయి, నవి ముంబాయి మున్సిపాలిటీ పరిధి లోకి వచ్చే సిఆర్‌జెడ్***

***i) మడ అడవుల క్షీణత, శుద్ధి చేయని వ్యర్థ జలాలు, ఘన రూప వ్యర్థాలను వదలటం కారణంగా తీర ప్రాంత జలాల కాలుష్యం వంటి పర్యావరణ అంశాలు, పేద ప్రజలకు మంచి ఇళ్ల సదుపాయాన్ని కల్పించవలసిన అవసరం వంటి పలు అంశాలను దృష్టిలో పెట్టుకొని ముంబాయి, నవి ముంబాయి ల లోని సిఆర్‌జెడ్ ప్రాంతాలలో మంత్రిత్వ శాఖ ప్రత్యేక నియంత్రణలను తీసుకువచ్చింది. ముంబాయి, నవి ముంబాయి లలోని సిఆర్‌జెడ్ ప్రాంతాలలో క్రింది నియంత్రణలు అమలులో ఉంటాయి.***

ii) నోటిఫికేషన్ లోని *6(i)* ఎ లో సూచించిన విధంగా సిఆర్‌జెడ్-*I* ప్రాంతాలలో క్రింది కార్యక్రమాలను చేపట్టటం జరుగుతుంది.

*(ఎ)* ముంబాయి, నవి ముంబాయి అభివృద్ధి ప్రణాళికలలో అనుమతి పొందిన రహదారుల నిర్మాణం, అప్రోచ్ రోడ్లు, మిస్సింగ్ లింక్ రోడ్లను స్టిల్ట్‌లపై అలల ప్రవాహానికి అడ్డంకి కాని రీతిలో నిర్మించటం జరుగుతుంది. నిర్మాణ ప్రక్రియలో దెబ్బతిన్న మడ అడవుల పునరుజ్జీవానికి చర్యలు తీసుకోవటం జరుగుతుంది. ఆ విధంగా నిర్మించిన రహదారులు, అప్రోచ్ రోడ్ల నుంచి భూభాగం వైపునకు సిఆర్‌జెడ్-*II* ప్రయోజనాలు ఒనగూరవు.

*(బి)* రిట్ పిటీషన్ నెంబర్ *3246* ఆఫ్ *2003*లో బొంబాయి హై కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు అన్ని మడ అడవుల ప్రాంతాలను మ్యాప్ చేయటం జరుగుతుంది. గుర్తించిన మడ అడవులకు అవసరమైన అన్ని సంరక్షణ చర్యలను మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలి.

*(సి)* పురాతత్వ ప్రాముఖ్యత ఉన్న వారసత్వ సంపద ప్రాంతాలను గుర్తించి వాటి సంరక్షణకు చేపట్టవలసిన చర్యల ప్రణాళికలను నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఒక్క సంవత్సరం లోపుగా సిద్ధం చేయాలి.

*(డి)* ఘన రూప వ్యర్థాల తొలగింపునకు ఏర్పాటయ్యే సాంప్రదాయ సైట్‌లకు అనుమతి లేదు.

*(ఇ)* నవి ముంబాయిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుల అభివృద్ధి చర్యలను చేపట్టటం జరుగుతుంది. నవి ముంబాయి ప్రాంత తీర ప్రాంత పర్యావరణానికి వాటిల్లిన నష్టాన్ని తగ్గించేందుకు అవసరమైన పర్యావరణ సంరక్షణ చర్యలను శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా నిర్ణయించటం జరుగుతుంది.

*(ఎఫ్)* ప్రమాద రేఖ నుంచి సముద్రం వైపునకు ఉన్న నివాస ప్రాంతాలు, నిర్మాణాల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలి. శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా తీసుకొనే ఈ చర్యలలో హార్డ్, సాఫ్ట్ మెథడ్స్ ఉండాలి.

*(జి)* సిఆర్‌జెడ్-*IV* ప్రాంతంతో సహా డ్రెడ్జింగ్, ఇసుక మైనింగ్ లను చేపట్టటానికి వీలు లేదు. ఇప్పటికే కొనసాగుతున్న సంబంధిత కార్యక్రమాలను వెంటనే నిలిపి వేయాలి.

*(హెచ్)* శుద్ధి చేయని మురికి నీరు, ఉద్గారాల ద్వారా తీర ప్రాంతాలు, తీర ప్రాంత జలాలు కలుషితం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలను తీసుకోవాలి. *3 (vi)* లో సూచించిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలి.

*iii)* సిఆర్‌జెడ్-*II* ప్రాంతాలు

*(ఎ)* నోటిఫికేషన్ వెలువడిన నాటికి **(19.2.1991** నాటికి**)** అమలులో ఉన్న టౌన్ అండ్

కంట్రీ ప్లానింగ్ రెగ్యులేషన్స్ లోని నియమ నిబంధనలకు లోబడి అభివృద్ధి / పునరభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలి.

(బి) తాజా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రెగ్యులేషన్‌ల లోని ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ / ఫ్లోర్ ఏరియా రేషియో లను అనుసరించి ప్రత్యేక ప్రాంతాలలో కొన్ని ప్రత్యేక భవనాల పునరభివృద్ధి నిర్మాణాలను ఆయా పునరభివృద్ధ పథకాలకు ప్రజా ధనం అందుబాటులో ఉండేట్లయితే, జీవావరణ భద్రత విషయంలో రాజీ పడకుండా అప్పటికే ఉన్న స్థానిక కుటుంబాల అవసరాలను తీర్చేలా చేపట్టటం జరుగుతుంది.

(సి) మురికి వాడల్లో నివసించే వారికి ఇళ్లను కల్పించేందుకు ఉద్దేశించిన మురికివాడల పునరావాస పథకాన్ని స్థానిక నియంత్రణలకు లోబడి పబ్లిక్ ఫైనాన్స్‌తో చేపట్టటం జరుగుతుంది.

(డి) 20,000 చదరపు మీటర్లకు మించిన అన్ని నిర్మాణ సంబంధ, టౌన్ షిప్ ప్రాజెక్టులలను ఇఐఎ నోటిఫికేషన్, 2006 ను అనుసరించి ఆమోదించాలి. 20,000 చదరపు మీటర్లకంటే తక్కువ ఉన్న ప్రాజెక్టులను పట్టణ ప్రాంతాల లోని సంబంధిత ప్రణాళికాధికారులు ఆమోదించవలసి ఉంటుంది.

IV. సిఆర్‌జెడ్-III ప్రాంతాలు

ఎ) సిఆర్‌జెడ్-II లోని అన్ని ఖాళీ ప్లాట్‌లను సిఆర్‌జెడ్ –3 గా వర్గీకరించటం జరుగుతుంది. అంటే, దానిని 'అభివృద్ధి చేయటానికి వీలు లేని జోన్'గా పేర్కొనటం జరుగుతుంది.

బి) సిఆర్‌జెడ్-II క్రిందకు వస్తూ, అనుమతి పొందిన సిజెడ్ఎంపి ప్రకారం సిఆర్‌జెడ్-IIగా వర్గీకరించవలసిన ఉద్యాన వనాలు, క్రీడా స్థలాలు, ఇతర బహిరంగ ప్రదేశాల విషయంలో 15% కంటే తక్కువ FSI ఉన్న వాటిని అనుమతించటం జరుగుతుంది. అయితే అటువంటి ఖాళీ ప్రాంతాలలో పౌర సదుపాయాలు, స్టేడియం, జిమ్నాషియం వంటి వినోదం, క్రీడలకు సంబంధించిన కార్యక్రమాల నిమిత్తం నిర్మాణాలను అనుమతించటం జరుగుతుంది. ఇళ్లు, వాణిజ్య సముదాయాలను ఆ ఖాళీ ప్రదేశాలలో అనుమతించరు.

2. కేరళకు సిఆర్‌జెడ్

i) కేరళ లోని బ్యాక్ వాటర్స్‌లో ఉన్న అన్ని ద్వీపాలకు సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ వర్తిస్తుంది.

ii) బ్యాక్ వాటర్స్‌లోని అన్ని ద్వీపాలకు హై టైడ్ లైన్ నుంచి భూభాగం వైపునకు 50 మీటర్ల సిఆర్‌జెడ్ ప్రాంతం ఉంటుంది.

iii) హెచ్‌టిఎల్ నుంచి 50 మీటర్ల దూరంలోపు అప్పటికే ఉన్న స్థానిక కమ్యూనిటీల నివాస గృహాలను బాగు చేయటం, లేదా పునర్నిర్మించటం చేయవచ్చు. కొత్త నిర్మాణాలను చేపట్టటానికి వీలు లేదు.

*iv)* *హెచ్‌టిఎల్ నుంచి భూభాగం వైపు **50** మీటర్ల దూరానికి మించి ఉన్న స్థానిక సమూహాల నివాస గృహాలను స్థానిక పంచాయతీల అనుమతితో నిర్మించవచ్చు.*

*v)* *ఫిషింగ్ జెట్టీ, చేపలను ఎండబెట్టే యార్డులు, వలలను బాగు చేసే యార్డులు, సాంప్రదాయ విధానాలతో చేపలను ప్రాసెస్ చేయటం, బోట్లను నిర్మించే యార్డులు, బోట్లను బాగు చేసే యార్డుల వంటి ఫోర్‌షోర్ సదుపాయాలను **0-50** మీటర్ల పరిధిలో చేపట్టవచ్చు.*

***3.*** *గోవాకు సిఆర్‌జెడ్*

*i)* *గోవా ప్రభుత్వం గోవా తీరం లో ఉన్న అన్ని జాలర్ల గ్రామాలను సర్వే చేసి మ్యాప్ చేయాలి. చేపలు పట్టటం, సంబంధిత అనుబంధ కార్యక్రమాలు అంటే, సాంప్రదాయ పద్ధతుల్లో చేపలను ప్రాసెస్ చేసే యార్డులు, బోటు నిర్మాణ యార్డులు, బోటు రిపేరు యార్డులు, వలలను బాగు చేసే యార్డులు, ఐస్ ప్లాంట్‌లు, ఐస్ స్టోరేజీ, వేలం హాళ్లు, జెట్టీల వంటి సదుపాయాలను కల్పించాలి.*

*ii)* *స్థానిక కమ్యూనిటీల నిర్మాణాల పునర్నిర్మాణం, రిపేర్ పనులను సిఆర్‌జెడ్‌లో అనుమతించటం జరుగుతుంది.*

*iii)* *ఆటుపోటు అలల ప్రభావానికి గురయ్యే, పర్యావరణ పరంగా సున్నితమైన లోతట్టు ప్రాంతాలు, ఖజాన్ లాండ్‌లను గుర్తించి మ్యాప్ చేయాలి. అటువంటి ఖజాన్ ప్రాంతాలకవెంబడి ఉండే మడ అడవులను సంరక్షించాలి. ఖజాన్ ప్రాంతాల సంరక్షణ లక్ష్యంగా నిర్వహణ ప్రణాళికను సిద్ధం చేయాలి. ఖజాన్ భూముల్లో ఎటువంటి అభివృద్ధి పనులను అనుమతించటం జరగదు.*

*iv)* *అఖాతాలు, క్రీక్‌ల వెంబడి ఇసుక దిబ్బలు, బీచ్‌లను సర్వే చేసి మ్యాప్ చేయాలి. అటువంటి ఇసుక దిబ్బల ప్రాంతాల్లో ఎటువంటి వ్యాపార కార్యక్రమాలను అనుమతించరు.*

*v)* *మోర్జిం, గాల్గిబా, అగొండా వంటి బీచ్‌లను తాబేళ్ల సంతానాభివృద్ధి ప్రాంతాలుగా గుర్తించి వన్య ప్రాణి సంరక్షణ చట్టం, **1972** క్రింద వాటిని పరిరక్షించటం జరుగుతోంది. తాబేళ్లు గుడ్లు పెట్టే ఈ బీచ్‌లను సర్వే చేసి వాటి సంరక్షణ నిర్వహణ ప్రణాళికలను సిద్ధం చేయాలి. తాబేళ్ల సంరక్షణ లక్ష్యంగా ఈ ప్రాంతాల్లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలను అనుమతించరు.*

***4.*** *సుందర్‌బన్‌లు, జీవావరణ పరంగా ప్రాధాన్యత ఉన్న ఇతర ప్రాంతాలకు సిఆర్‌జెడ్*

*(ఎ)* *మొత్తం సుందర్‌బన్ బయోస్ఫియర్, గుజరాత్ లోని గల్ఫ్ ఆఫ్ ఖంబాత్, గల్ఫ్ ఆఫ్ కచ్, మహారాష్ట్ర లోని మాల్వన్, వాసవి-మనోరి, కర్నాటక లోని ఆఖ్రా-రత్నగిరి, కార్వార్, కూందాపూర్, కేరళ లోని వెంబనాడ్, ఒరిస్సా లోని భీతర్‌కర్నికా, ఆంధ్ర ప్రదేశ్ లోని*

తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాల లోని కోరింగా వంటి జీవావరణ పరంగా ప్రాధాన్యత ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిని క్రిటికల్లీ వల్నరబుల్ కోస్టల్ ఏరియాలు (సివిసిఏ)గా ప్రకటించాలి.

(బి) మడ అడవుల సంరక్షణ, నిర్వహణ, డిస్పెన్సరీలు, పాఠశాలలు, పబ్లిక్ రెయిన్ షెల్టర్లు, కమ్యూనిటీ టాయ్‌లెట్లు, బ్రిడ్జిలు, రోడ్లు, జెట్టీలు, నీటి సరఫరా, డ్రైనేజీ, సీవరేజి వంటి ప్రజా అవసరాలు, సముద్ర మట్టంలో పెరుగుదల వంటి వాటిని పరిగణన లోకి తీసుకుని నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి సంవత్సరం లోపుగా ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను రూపొందించాలి.

(సి) సుందర్‌బన్‌లు, జీవావరణ పరంగా సున్నితమైన ఇతర ప్రాధాన్య ప్రాంతాల ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్ (ఐఎంపి)లను పర్యావరణ (పరిరక్షణ) చట్టం, **1986** ప్రకారం ప్రజాభిప్రాయాలను తెలుసుకొన్న అనంతరం మంత్రిత్వ శాఖ అనుమతించి నోటిఫై చేయాలి.

డి) నోటిఫై చేసిన ఐఎంపిలను నిర్ణీత సమయంలోగా అమలు చేసేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి సహాయం అందుతుంది.

ఇ) అప్పటి వరకు ఐఎంపిలను అనుమతించి నోటిఫై చేయటం జరుగుతుంది. డిస్పెన్సరీలు, పాఠశాలలు, పబ్లిక్ రెయిన్ షెల్టర్లు, కమ్యూనిటీ టాయ్‌లెట్లు, బ్రిడ్జిలు, రహదారులు, జెట్టీలు, నీటి సరఫరా, డ్రైనేజీ, సివరేజీ వంటి సాంప్రదాయ కుటుంబాలకు అవసరమైన సదుపాయాలను ఆయా సందర్భాలననుసరించి సిజెడ్‌ఎంఎ అనుమతిస్తుంది.

(ఫైల్ నెం. ............ ఐఎ – 3)

అనుబంధం-I

## తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికల తయారీకి మార్గదర్శకాలు

*I. ఎ. హై టైడ్ లైన్ ను నిర్ధారించటం*

*1.* హై టైడ్ లైన్ (హెచ్‌టిఎల్), లో టైడ్ లైన్ (ఎల్‌టిఎల్)లను కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ఆమోదం పొందిన అధీకృత సంస్థలు నేషనల్ సెంటర్ ఫర్ సస్టయినబుల్ కోస్టల్ జోన్ (ఎన్‌సిఎస్‌సిజెడ్) సిఫార్సుల మేరకు నిర్ధారిస్తాయి.

*2.* కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఏజెన్సీలు *1: 25,000* స్కేలుతో తీర ప్రాంత నిర్వహణ ప్రణాళిక (సిజెడ్ఎం) మ్యాప్‌లపై హెచ్‌టిఎల్ / ఎల్‌టిఎల్ లను నమోదు చేస్తాయి.

*3.* సిఆర్‌జెడ్‌ను నిర్ణయించేందుకు స్థానిక సంస్థల అధికారులు ఉపయోగించుకొనేందుకు స్థానిక స్థాయి సిజెడ్ఎం మ్యాపులను తయారు చేయటం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన సిజెడ్ఎం మ్యాపులకు అనుగుణంగా కాడస్ట్రాల్ స్కేలుపై స్థానిక స్థాయి సిజెడ్ఎం మ్యాపులను రూపొందించటం జరుగుతుంది.

*బి.* సిజెడ్ఎం మ్యాపుల తయారీ

*2.* సర్వే ఆఫ్ ఇండియా (ఎస్ఓఐ) నుంచి *1:25,000* స్కేలుతో ఉన్న బేస్ మ్యాపులను సేకరించటం జరుగుతుంది. *1:25,000* మ్యాపులు అందుబాటులో లేనప్పుడు, *1:50,000* మ్యాపులను బేస్ తయారు చేసేందుకు అనువుగా *1:25,000* స్కేలుకు పెద్దవిగా చేయటం జరుగుతుంది. ఈ మ్యాపులు క్రింద సూచించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయి.

యూనిట్ : *7.5* మినట్స్ / *7.5* మినట్స్

నంబరింగ్ : సర్వే ఆఫ్ ఇండియా షీట్‌లలో నంబర్‌లు వేసే పద్ధతి

హారిజాంటల్ డాటం : ఎవరెస్ట్ లేదా *WGS 84*

వర్టికల్ డాటం : సగటు సముద్రం

టోపోగ్రఫీ : ఎస్ఓఐ మ్యాపుల లోని టోపోగ్రఫీని తాజా శాటిలైట్ చిత్రాలు, ఏరియల్ ఫోటోగ్రాఫ్‌ల ఆధారంగా నవీకరించటం జరుగుతుంది.

*5.* బేస్ మ్యాప్‌లపై మార్క్ చేసిన అత్యంత ఎత్తయిన నీటి మట్టం (హెచ్‌డబ్ల్యుఎల్), అతి తక్కువ నీటి మట్టం (ఎల్‌డబ్ల్యుఎల్) స్థాయిలను సిజెడ్ఎం మ్యాప్‌లకు బదిలీ చేయటం జరుగుతుంది. క్షేత్ర స్థాయి / శాటిలైట్ చిత్రాలు / ఏరియల్ ఫోటోగ్రాఫ్‌ల లోని కోస్టల్ జియోమార్ఫలాజికల్ సిగ్నేచర్స్ ఆధారంగా హెచ్‌డబ్ల్యుఎల్ / ఎల్‌డబ్ల్యుఎల్ లలో మార్పుచేర్పులు చేసి జిఆర్‌జెడ్ నోటిఫికేషన్‌కు అనుగుణంగా

హెచ్‌టిఎల్ / ఎల్‌టిఎల్‌లను డీమార్కేట్ చేయటం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఏజెన్సీల ద్వారా ఈ కార్యక్రమం జరుగుతుంది.

6. హెచ్‌టిఎల్ / ఎల్‌టిఎల్‌లను గుర్తించటంలో క్రింద సూచించిన జియోమార్ఫలాజికల్ లక్షణాలను పరిగణించటం జరుగుతుంది.

శాండీ బీచ్‌ల విషయంలో భూమి వైపు క్రెస్ట్ (ఋతుసంబంధం)

రాళ్లు, హెడ్‌లాండ్‌లు, క్లిఫ్‌లు

సముద్రపు గోడలు / రివెట్‌మెంట్‌లు / ఎంబార్క్‌మెంట్‌లు

7. హెచ్‌టిఎల్‌ను బట్టి 500 మీటర్లు, 200 మీటర్ల రేఖలను గుర్తించటం జరుగుతుంది.

8. హెచ్‌టిఎల్ (సిఆర్‌జెడ్ నోటిఫికేషన్‌లో నిర్వచించిన ప్రకారం) ఎల్‌టిఎల్ లను సిజెడ్‌ఎం మ్యాపులలో ఆటుపోట్ల ప్రభావానికి గురయ్యే జలాశయాల ఒడ్డు వెంట జియోమోర్ఫలాజికల్ సిగ్నేచర్‌లు / లక్షణాల ఆధారంగా గుర్తించటం జరుగుతుంది.

9. సిఆర్‌జెడ్ నోటిఫికేషన్‌ను అనుసరించి వేర్వేరు తీర ప్రాంత జోన్‌లను వర్గీకరించటం జరుగుతుంది.

10. సమాచార ఉప వర్గీకరణకు జాతీయ, అంతర్జాతీయ ప్రమాణ వర్ణాల కోడ్‌లను ఉపయోగించటం జరుగుతుంది.

సి. స్థానిక స్థాయి సిజెడ్‌ఎం మ్యాపులు

స్థానిక సంస్థలు, ఇతర ఏజెన్సీలు తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికలను అమలు చేసేందుకు స్థానిక స్థాయి సిజెడ్‌ఎం మ్యాపులు ఉపయోగపడతాయి.

11. 1:3960 లేదా ఇందుకు దగ్గర స్కేలుతో ఉన్న క్యాడస్ట్రల్ (గ్రామ) మ్యాప్‌లను బేస్ మ్యాపులుగా వినియోగించటం జరుగుతుంది.

12. ప్రమాణ నియమాలకు అనుగుణంగా తయారు చేసిన ఈ మ్యాపులు రెవెన్యూ అధికారుల వద్ద అందుబాటు లో ఉంటాయి.

13. హెచ్‌టిఎల్ (సిఆర్‌జెడ్ నోటిఫికేషన్‌లో నిర్వచించిన ప్రకారం), ఎల్‌టిఎల్ లను క్యాడస్ట్రల్ మ్యాపులలో తీర ప్రాంత జియోమోర్ఫలాజికల్ సిగ్నేచర్‌లు / లక్షణాల ఆధారంగా భౌతికంగా పరిశీలించి, కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన సిజెడ్‌ఎం మ్యాపులకు అనుగుణంగా గుర్తించటం జరుగుతుంది.

14. గుర్తించిన హెచ్‌టిఎల్‌ను అనుసరించి 500 మీటర్లు, 200 మీటర్ల రేఖలను నిర్ధారించటం జరుగుతుంది.

15. హెచ్‌టిఎల్ (సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991 లో నిర్వచించిన ప్రకారం) ఎల్‌టిఎల్ లను సిజెడ్‌ఎం మ్యాపులలో ఆటుపోట్ల ప్రభావానికి గురయ్యే జలాశయాల ఒడ్డు వెంట జియోమోర్ఫలాజికల్ సిగ్నేచర్‌లు

/ లక్షణాల ఆధారంగా గుర్తించటం జరుగుతుంది.

16. వర్గీకరణలను సిజెడ్ఎం మ్యాపుల నుంచి స్థానిక స్థాయి సిజెడ్ఎం మ్యాపులకు బదిలీ చేయటం జరుగుతుంది.

17. సిజెడ్ఎం మ్యాపుల నుంచి చిహ్నాలను తీసుకోవటం జరుగుతుంది.

18. సిజెడ్ఎం మ్యాపులలో ఇచ్చిన వర్ణాల కోడ్‌లను ఉపయోగించటం జరుగుతుంది.

19. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన స్థానిక ఏజెన్సీలు క్యాడస్ట్రల్ మ్యాపుల డీమార్కేషన్ చేస్తాయి. సంబంధిత రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల తీర ప్రాంత నిర్వహణ అథారిటీల మార్గదర్శకత్వంలో స్థానిక ఏజెన్సీలు పని చేస్తాయి.

డి. హాని మ్యాపింగ్

## II. సిఆర్‌జెడ్ ప్రాంతాల వర్గీకరణ

1. సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ లోని 5 వ పేరా కు అనుగుణంగా సిఆర్‌జెడ్-I, సిఆర్‌జెడ్-II, సిఆర్‌జెడ్-III, సిఆర్‌జెడ్-IV, సిఆర్‌జెడ్-V లను డీమార్కేట్ చేస్తూ సిజెడ్ఎం మ్యాప్‌లను తయారు చేయటం జరుగుతుంది.

2. ఆ ప్రాంత భూ వినియోగ ప్రణాళికలను సిజెడ్ఎం మ్యాప్‌లలో స్పష్టంగా పేర్కొనటంతో పాటు సిఆర్‌జెడ్–I ప్రాంతాలను తెలియజేయటం జరుగుతుంది. పేరా 7 (1) ఎ, మరియు బి లలో పేర్కొన్న సిఆర్‌జెడ్-I ప్రాంతాలన్నీ స్పష్టంగా పేర్కొనటంతో పాటు ప్రతి ఒక్క సిఆర్‌జెడ్–I ప్రాంతానికీ కలర్ కోడ్‌లను ఇవ్వటం జరుగుతుంది.

3. 10,000 చదరపు మీటర్లకు మించిన వైశాల్యంతో ఉన్న మడ అడవుల వెంట బఫర్ జోన్‌లను వేరే రంగుతో సూచించటం జరుగుతుంది. బఫర్ జోన్‌ను కూడా సిఆర్‌జెడ్–I ప్రాంతంగా వర్గీకరించటం జరుగుతుంది.

4. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నిర్ధారించిన ప్రమాద రేఖను 1:25,000 స్కేలు సిజెడ్ఎం మ్యాప్‌లపై, క్యాడస్ట్రల్ స్కేల్ మ్యాప్‌లపై సూపర్ ఇంపోజ్ చేయటం జరుగుతుంది.

5. మొత్తం ప్లాట్‌లకవైశాల్యంలో నిర్మాణం జరిగిన ప్లాట్‌లు 50 శాతం కంటే ఎక్కువ ఉండి పేరా 7 (2)లో నియమాలు వర్తిస్తున్నపుడు ఆ ప్రాంతాలు సిఆర్‌జెడ్–II క్రిందకు వస్తాయి.

6. సిఆర్‌జడ్–III ప్రాంతాలలోని మత్స్యకార గ్రామాలు, మత్స్యకారుల సమష్టి ఆస్తులు, చేపలు పట్టే జట్టీలు, చేపలు ఎండపెట్టే స్థలాలు, ఎత్తైన దిమ్మెలు, చేపలు పట్టడానికి అనువైన సదుపాయాలు. మత్స్యకారులకు వైద్యం, రోడ్లు, పాఠశాలలు మొదలైనటు వంటి సదుపాయాలను క్యాడస్ట్రల్ స్కేల్ మ్యాప్‌లపై సూచించాలి.

7. సిఆర్‌జడ్–IV ప్రాంతంలోని నీటి వనరుల వివరాలను స్పష్టంగా పేర్కొనాలి. నీటి వనరు సముద్రం,

బ్యాక్ వాటర్, నదీ ముఖ ద్వారం, అఖాతం, క్రీక్, లాగున్. నీటి వనరులను ఈ విధంగా వర్గీకరించేందుకు నావికా హైడ్రోగ్రఫిక్ కార్యాలయం ఉపయోగించే పదాలపై ఆధారపడాలి. ప్రామాణికంగా తీసుకోవాలి.

*8.* జలాశయాలలో చేపలు పట్టే ప్రాంతాన్ని, చేపల సంతానోత్పత్తి ప్రాంతాలను స్పష్టంగా సూచించాలి.

*9.* కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశించిన నీటి నాణ్యతా ప్రమాణాలు అనుసరించి, ఆ ప్రాంతంలోని జల కాలుష్యస్థాయిని పేర్కొనాలి.

*10.* సిఆర్‌జెడ్-*V* ప్రాంతాలలో భూ వినియోగ మ్యాప్‌లను సిఆర్‌జెడ్-*I*, సిఆర్‌జెడ్-*II*, సిఆర్‌జెడ్-*III*, సిఆర్‌జెడ్-*IV* లను స్పష్టంగా పేర్కొంటూ తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికలతో సూపర్ ఇంపోజ్ చేయాలి. సముద్రం వైపునకు జరిగిన అధీకృత అభివృద్ధిని స్పష్టంగా తెలియజేయాలి.

*11.* సునామీలు, తుఫానులు, అలల తాకిడి నుంచి రక్షించడానికి, సహాయక చర్యలు చేపట్టడానికి తుఫాను ఆశ్రయ కేంద్రాలు, వర్షం నుంచి రక్షణ కేంద్రాలు, హెలిపాడ్‌లు, ఇతర మౌలిక సదుపాయాలైన రహదారుల నెట్‌వర్క్‌ని సిఎంజడ్ మ్యాప్‌లలో స్పష్టంగా సూచించాలి.

*III.* తీరప్రాంత యాజమాన్య ప్రణాళికల రివిజన్

*1.* ఏవైనా సందేహాలు తలెత్తినపుడు సంబంధిత రాష్ట్ర / కేంద్ర పాలిత తీర ప్రాంత నిర్వహణ అథారిటీ ఆ విషయాన్ని నేషనల్ సెంటర్ ఫర్ సస్టయినబుల్ కోస్టల్ జోన్ కు తెలియజేయాలి. తాజా శాటిలైట్ చిత్రాలు, గ్రౌండ్ ట్రూతింగ్ ఆధారంగా సిజెడ్ఎంపిలను నేషనల్ సెంటర్ ఫర్ సస్టయినబుల్ కోస్టల్ జోన్ పరిశీలిస్తుంది. మార్పులు చేసిన మ్యాప్‌లను కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖకు రికార్డుల నిమిత్తం సమర్పించాలి.

*2.* తీర ప్రాంత గతిశీల లక్షణాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి సిజెడ్ఎం మ్యాప్‌లను పున: సమీక్షించాలి.

*IV.* సిజెడ్ఎంపిపై ప్రజల అభిప్రాయాలు

ఎ) తయారు చేసిన ముసాయిదా సిజెడ్ఎంపి లకు ఎక్కువగా ప్రచారం కల్పించి, ***EIA*, 1986**కు అనుగుణంగా సలహాలు, అభ్యంతరాలను స్వీకరించాలి.

బి) సిజెడ్ఎంపిలకు సంబంధించి అందిన సలహాలు, అభ్యంతరాలను అనుసరించి మార్పులు చేసి కేంద్ర పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ ఆమోదాన్ని పొందాలి.

సి) ఆమోదం పొందిన సిజెడ్ఎంపి ని కేంద్ర పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో, సంబంధిత రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల సిజెడ్ఎంఎల వెబ్‌సైట్‌లో పెట్టటం జరుగుతుంది. పంచాయతీ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో హార్డ్ కాపీలను అందుబాటులో ఉంచటం జరుగుతుంది.

**అనుబంధం–II**

**(పేరాగ్రాఫ్ 3, సబ్ పేరాగ్రాఫ్ 3 (2) (బి) చూడండి)**

ఎస్‌పిసిజెడ్ –I(i) మినహా ఎస్‌పిసిజెడ్‌లలో నిల్వ చేసేందుకు అనుమతి ఉన్న పెట్రోలియం, రసాయన ఉత్పత్తుల జాబితా

i) ముడి చమురు

ii) లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్

iii) మోటార్ స్పిరిట్

iv) కిరోసిన్

v) ఏవియేషన్ ఇంధనం

vi) హై స్పీడ్ డీజిల్

vii) లూబ్రికేటింగ్ ఆయిల్

viii) బ్యుటేన్

ix) ప్రొపేన్

x) కంప్రెస్డ్ నాచురల్ గ్యాస్

xi) నాఫ్థా

xii) ఫర్నేస్ ఆయిల్

xiii) తక్కువ సల్ఫర్ ఉన్న హెవీ స్టాక్

xiv) లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్

xv) ఎరువులు, ఎరువుల తయారీకి వాడే ముడి పదార్థాలు

**అనుబంధం–III**

**కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ముందస్తు అనుమతితో యాత్రికులు / సందర్శకులకు తాత్కాలిక వసతి నిమిత్తం ఎస్‌పిసిజెడ్–III ఎస్‌పిసిజెడ్–II గా పేర్కొన్న ప్రాంతాలలో బీచ్ రిసార్టులు, హోటళ్ల అభివృద్ధికి మార్గదర్శకాలు**

1. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ముందస్తు అనుమతితో యాత్రికులు / సందర్శకులకు తాత్కాలిక వసతి నిమిత్తం ఎస్‌పిసిజెడ్–III ఎస్‌పిసిజెడ్–II గా పేర్కొన్న ప్రాంతాలలో బీచ్ రిసార్టులు, హోటళ్ల అభివృద్ధిని క్రింది నియమాల ప్రకారం చేపట్టవచ్చు

ఎ) ***ప్రమాద రేఖ నుంచి సముద్రం వైపునకు, లో టైడ్ లైన్ మరియు హై టైడ్ లైన్‌ల మధ్య ఏ విధమైన నిర్మాణాలను ప్రాజెక్టులో భాగంగా చేపట్టటానికి వీలు లేదు***

బి) భౌగోళికాంశాలు, మొత్తం తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికలను పరిశీలించిన పిమ్మట, వ్రాతపూర్వకంగా కారణాలను నమోదు చేసి ఏ నిర్మాణాన్ని అయిన కేంద్ర ప్రభుత్వం నియమాలు, నియంత్రణలతో అనుమతించవచ్చు.

సి) ప్రైవేట్ ఆస్థుల చుట్టూ చెట్లతో కూడిన లైవ్ ఫెన్సింగ్ లేదా బార్బ్‌డ్ వైర్ ఫెన్సింగ్‌ను ప్రజలు బీచ్ లోనికి వెళ్లేందుకు అడ్డం కాని రీతిలో ఉన్నప్పుడు అనుమతించవచ్చు.

డి) ఇసుక దిబ్బలను చదునుగా చేయటానికి వీలు లేదు

ఇ) క్రీడల నిమిత్తం గోల్ పోస్ట్‌లు, నెట్ పోస్ట్‌లు, లాంప్ పోస్ట్‌లు మినహా మరే ఇతర శాశ్వత నిర్మాణాలను అనుమతించటం జరగదు

ఎఫ్) ఆ ప్రాంతంలో భూగర్భ జల ప్రవాహంపై ప్రతికూల ప్రభావం ఏమీ ఉండదని రాష్ట్ర భూగర్భ జల అథారిటీ నుంచి నిరభ్యంతర పత్రాన్ని పొందినప్పుడు బేస్‌మెంట్ నిర్మాణానికి అనుమతి లభిస్తుంది. అయితే అట్టి నిరభ్యంతర పత్రాన్ని ఇచ్చే ముందు రాష్ట్ర భూగర్భ జల అథారిటీ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పరిగణన లోకి తీసుకోవాలి.

జి) 'నో డెవలప్‌మెంట్ జోన్' లో ఏ విధమైన నిర్మాణాలను అనుమతించనప్పటికీ, ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్‌ను లెక్కించేందుకు నో డెవలప్‌మెంట్ జోన్‌లో ఉన్న పోర్షన్‌తో సహా మొత్తం ప్లాట్ విస్తీర్ణాన్ని పరిగణించటం జరుగుతుంది.

హెచ్) మొత్తం ప్లాట్ పరిమాణం 0.4 హెక్టార్లకంటే తక్కువ ఉండకూడదు. అన్ని అంతస్తులలో విస్తీర్ణం ప్లాటు సైజులో 33 శాతానికి మించకూడదు. అంటే ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ 0.33 కి మించకూడదు. ఆరుబయట ప్రాంతాన్ని తగిన విధంగా లాండ్‌స్కేప్ చేసి, చెట్లను పెంచాలి.

ఐ) పరిసరాలలోని లాండ్ స్కేప్, నిర్మాణ శైలిని అనుసరించి నిర్మాణాలు చేపట్టాలి.

జె) మొత్తం నిర్మాణం ఎత్తు పై కప్పుపై అంచు వరకు లెక్కించినప్పుడు 9 మీటర్లకు మించకూడదు. రెండు అంతస్తులకు మించకూడదు (గ్రౌండ్ ఫ్లోర్, పైన ఒక ఫ్లోర్).

కె) హై టైడ్ లైన్ నుంచి 200 మీటర్ల దూరం లోపు నుంచి భూగర్భ జలాన్ని తోడకూడదు. కేంద్ర, రాష్ట్ర భూగర్భ జల బోర్డుల నియమాలకు అనుగుణంగా 200 నుంచి 500 మీటర్ల జోన్ నుంచి నీటిని పొందవచ్చు.

ఎల్) భవనాల స్ట్రక్చరల్ ఫౌండేషన్‌కు మినహా ఇసుక వెలికితీత, ఇసుకను చదును చేయటం, తవ్వటం చేసేందుకు అనుమతి లేదు. హై టైడ్ లైన్ నుంచి 500 మీటర్ల దూరం లోపు ఈత కొలనులను నిర్మించేందుకు వీలు లేదు.

ఎం) ప్రాజెక్టు ప్రాంతం నుంచి వచ్చే ఉద్గారాలు, ఘన రూప వ్యర్థాలను శుద్ధి చేసి విడుదల చేసినప్పుడు, శబ్ద స్థాయి పరిమితుల వంటివి పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986లో భాగంగా కేంద్ర, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లు, లేదా సంబంధిత అథారిటీలు నిర్ణయించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.

ఎన్) వ్యర్థాల శుద్ధికి తగిన ఏర్పాట్లను చేయాలి. శుద్ధి చేయని ద్రవ, ఘన రూప వ్యర్థాలను నీళ్ల లోకి లేదా బీచ్ లోకి వదిలి పెట్టకుండా చూడాలి.

ఓ) ప్రజలు బీచ్ లోనికి వెళ్లేందుకు వీలుగా ఏ రెండు హోటళ్లు లేదా రిసార్టుల మధ్య అయినా కనీసం 20 మీటర్ల వెడల్పుతో ఖాళీ ఉండేలా చూడాలి. ఈ గ్యాప్‌లు 500 మీటర్ల కంటే తక్కువ కాకుండా చూడాలి.

పి) అటవీ భూములను అటవేతర కార్యక్రమాల నిమిత్తం ఉపయోగించటం ప్రాజెక్టులో భాగంగా ఉంటే, అటవీ (సంరక్షణ) చట్టం, 1980 ప్రకారం క్లియరెన్స్ పొందాలి. ఇతర కేంద్ర, రాష్ట్ర చట్టాలకు లోబడి ప్రాజెక్టు అనుమతులు పొందాలి.

క్యు) రాష్ట్ర / కేంద్ర పాలిత టూరిజం శాఖ అనుమతులను పొంది ఉండాలి.

II. పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలలో (మెరైన్ పార్కులు, మడ అడవులు, కోరల్ రీఫ్‌లు, చేపల బ్రీడింగ్, స్పానింగ్ గ్రౌండ్‌లు, వన్యప్రాణి ఆవాసాలు, కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు నోటిఫై చేసిన ఇతర ప్రాంతాలు) బీచ్ రిసార్టులు, హోటళ్ల నిర్మాణానికి అనుమతి లేదు.

**అనుబంధం - IV**

## సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ వర్తించే ప్రాజెక్టులకు క్లియరెన్స్ కోరేందుకు ఫారం-I

ప్రాథమిక సమాచారం:

ప్రాజెక్టు పేరు :

పరిశీలనలో ఉన్న ప్రాంతం /సైట్ ప్రత్యామ్నాయాలు :

ప్రాజెక్టు పరిమాణం (మొత్తం విస్తీర్ణం) :

ప్రాంత సిఆర్‌జెడ్ వర్గీకరణ:

ప్రాజెక్టు అంచనా వ్యయం:

కాంటాక్ట్ సమాచారం :

*II.* కార్యక్రమం

*1. ప్రాజెక్టు నిర్మాణం, ఆపరేషన్ లేదా డీకమిషనింగ్ ఆ ప్రాంతంలో కలిగించే భౌతికమైన మార్పులు (టోపోగ్రఫీ, భూమి వినియోగం, జలాశయాల్లో మార్పుల వంటివి)*

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 1.1 | భూమి వినియోగంలో తీవ్రతతో సహా (స్థానిక భూ వినియోగ ప్రణాళికతో పోల్చి) భూమి వినియోగం, లాండ్ కవర్, టోపోగ్రఫీలో శాశ్వత, తాత్కాలికంగా వచ్చే మార్పులు | | |
| 1.2 | అనుమతించిన తీర ప్రాంత నిర్వహణ ప్రణాళిక ప్రకారం సిఆర్‌జెడ్ వర్గీకరణ వివరాలు | | |
| 1.3 | సిఆర్‌జెడ్-I ప్రాంతాల్లో ఉందా? | | |
| 1.4 | సిఆర్‌జెడ్-II ప్రాంతాల నుంచి ఎంత దూరం? | | |

| | | | |
|---|---|---|---|
| 1.5 | పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ మ్యాప్ చేసిన ప్రమాద (హజార్డ్)జోన్‌లో ఉందా? | | |
| 1.6 | తుఫాను, సునామీ, టైడల్ సర్జ్, సబ్‌డక్షన్, భూకంపాలు వచ్చే ప్రాంతంలో ఉందా? | | |
| 1.7 | ఉప్పు నీరు చొచ్చుకు వచ్చే ప్రాంతమా? | | |
| 1.8 | ఉన్న భూమి, వృక్ష సమూహం, భవనాల క్లియరెన్స్ | | |
| 1.9 | కొత్త భూ వినియోగాలను సృష్టిస్తుందా? | | |
| 1.10 | నిర్మాణ పూర్వ పరిశోధనలు, ఉదా: బోర్ హోల్, సాయిల్ టెస్టింగ్ | | |
| 1.11 | నిర్మాణ పనులు | | |
| 1.12 | కూల్చివేత పనులు | | |
| 1.13 | నిర్మాణం పనుల నిమిత్తం తాత్కాలిక సైటులు లేదా నిర్మాణ కార్మికుల కోసం ఇళ్లు | | |
| 1.14 | భూమిపై భవనాలు, నిర్మాణాలు లేదా లీనియర్ నిర్మాణాలు, కట్ ఫిల్ లేదా ఎక్స్‌కవేషన్ల వంటి ఎర్త్ వర్క్‌లు | | |
| 1.15 | మైనింగ్, టన్నెలింగ్ వంటి భూగర్భ పనులు | | |
| 1.16 | రిక్లమేషన్ పనులు | | |
| 1.17 | డ్రెడ్జింగ్, రిక్లమేషన్ / లాండ్ ఫిల్లింగ్ / డ్రెడ్జిడ్ మెటీరియల్ తొలగింపు | | |
| 1.18 | ఆఫ్‌షోర్ నిర్మాణాలు | | |

| | | | |
|---|---|---|---|
| 1.19 | ఉత్పత్తి ప్రక్రియలు | | |
| 1.20 | గూడప్పు లేదా మెటీరియల్ నిల్వ సదుపాయాలు | | |
| 1.21 | ఘన రూప వ్యర్థాలు, ద్రవ రూప వ్యర్థాల శుద్ధి సదుపాయాలు | | |
| 1.22 | ఆపరేషనల్ కార్మికుల కోసం దీర్ఘకాలిక ఇళ్ల సదుపాయాలు | | |
| 1.23 | నిర్మాణ సమయంలో లేదా ఆపరేషన్ సమయంలో కొత్త రోడ్డు, రైలు, సముద్ర రవాణా | | |
| 1.24 | కొత్త లేదా మార్చిన రూట్లు మరియు స్టేషన్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులతో సహా కొత్త రోడ్డు, ఎయిర్ వాటర్ బోర్న్ లేదా ఇతర రవాణా సదుపాయాలు | | |
| 1.25 | ఉన్న రవాణా మార్గాల మూసివేత లేదా దారి మళ్లింపు లేదా ట్రాఫిక్ కదలికలలో మార్పులకు దారి తీసే మౌలిక సదుపాయాలు | | |
| 1.26 | కొత్త లేదా డైవర్ట్ చేసిన ట్రాన్స్‌మిషన్ లైన్లు, పైపు లైన్లు | | |
| 1.27 | నీటి ప్రవాహాల లేదా ఆక్విఫర్‌ల హైడ్రాలజీకి సంబంధించి ఇంపౌండ్‌మెంట్, డామింగ్, కల్వర్టింగ్, రీఅలైన్‌మెంట్ లేదా ఇతర మార్పులు | | |
| 1.28 | వాగులు లేదా నదుల క్రాసింగ్ | | |
| 1.29 | భూగర్భం నుంచి లేదా ఉపరితల నీటి వనరుల నుంచి నీరు తోడటం లేదా బదిలీ చేయటం | | |

| | | | |
|---|---|---|---|
| 1.30 | జలాశయాల్లో మార్పులు, లేదా భూ ఉపరితలం డ్రైనేజ్ లేదా రన్‌ఆఫ్‌ను ప్రభావితం చేయటం | | |
| 1.31 | సిబ్బంది, నిర్మాణ సామగ్రి, ఆపరేషన్, డీకమిషనింగ్ సామగ్రి రవాణా | | |
| 1.32 | పర్యావరణంపై ప్రభావం చూపే దీర్ఘకాలిక డిస్‌మాంట్లింగ్ లేదా డీ కమిషనింగ్ లేదా రెస్టోరేషన్ పనులు? | | |
| 1.33 | డీకమిషనింగ్ సందర్భంగా పర్యావరణంపై ప్రభావం చూపే కొనసాగుతున్న పనులు | | |
| 1.34 | తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఆ ప్రాంతానికి వచ్చే జనాభా | | |
| 1.35 | విదేశీ జాతుల ప్రవేశం | | |
| 1.36 | స్థానిక జాతుల లేదా జన్యు వైవిధ్య నష్టం | | |
| 1.37 | ఇతర చర్యలు | | |

*2. ప్రాజెక్టు నిర్మాణం లేదా నిర్వహణ నిమిత్తం ఉపయోగించే సహజ వనరులు (భూమి, నీరు, శక్తి, సామగ్రి, ముఖ్యంగా పునరుద్ధరింప వీలు లేనివి లేదా తక్కువగా అందుబాటులో ఉన్నవి)*

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 2.1 | భూమి, ముఖ్యంగా అభివృద్ధి చెందని లేదా వ్యవసాయ భూమి (హెక్టార్లలో) | | |
| 2.2 | నీరు (మూలం, పోటీపడే వినియోగ దారులు) యూనిట్ : KLD లలో | | |
| 2.3 | ఖనిజాలు (MT) | | |
| 2.4 | నిర్మాణ సామగ్రి – రాళ్లు, అగ్రిగేట్స్, ఇసుక / మట్టి (మూలం – MT లలో) | | |

| | | | |
|---|---|---|---|
| 2.5 | అడవులు, కలప (మూలం – MTలలో) | | |
| 2.6 | శక్తి విద్యుత్తు, ఇంధనాలతో సహా – (మూలం, పోటీ పడే వినియోగదారులు) యూనిట్: ఇంధనం (MT), విద్యుత్తు (MW) | | |
| 2.7 | ఇతర సహజ వనరులు (తగిన ప్రామాణిక యూనిట్లను ఉపయోగించండి) | | |

3. మానవారోగ్యానికి, పర్యావరణానికి హాని కలిగించే లేదా మానవారోగ్యానికి హాని కలిగిస్తాయని భావించే వినియోగం, నిల్వ, రవాణా, హ్యాండ్లింగ్, పదార్థాల తయారీ

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 3.1 | ఎంఎస్ఐహెచ్సి నియమాల ప్రకారం మానవారోగ్యానికి లేదా పర్యావరణానికి (వృక్షాలు, జంతువులు, నీటి సరఫరా) హాని కలిగించే పదార్థాలు లేదా మెటీరియల్ | | |
| 3.2 | వ్యాధులు సంభవించటంలో మార్పులు, లేదా వ్యాధి వ్యాప్తిలో మార్పులు (ఉదా: కీటకాలు లేదా నీళ్ల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు) | | |
| 3.3 | ప్రజా సంక్షేమం పై ప్రభావం. ఉదా: జీవన పరిస్థితుల్లో మార్పులు | | |
| 3.4 | ప్రాజెక్టు కారణంగా ప్రభావితులయ్యే బలహీన ప్రజలు. ఉదా: ఆసుపత్రి రోగులు, పిల్లలు, వృద్ధులు | | |
| 3.5 | ఇతర కారణాలు | | |

*4. నిర్మాణం, నిర్వహణ, లేదా డీకమిషనింగ్ సందర్భంగా వెలువడే ఘన రూప వ్యర్థాలు (నెలకు మెట్రిక్ టన్నులలో)*

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 4.1 | పాడు చేయటం, ఎక్కువ భారం కావటం లేదా వ్యర్థాల మైనింగ్ | | |
| 4.2 | మున్సిపల్ వ్యర్థాలు (గృహ సంబంధ లేదా వాణిజ్య వ్యర్థాలు) | | |
| 4.3 | హానికర వ్యర్థాలు (హానికర వ్యర్థాల నిర్వహణ నియమాల ప్రకారం) | | |
| 4.4 | ఇతర పారిశ్రామిక ప్రక్రియల వ్యర్థాలు | | |
| 4.5 | అదనంగా మిగిలిన ఉత్పత్తులు | | |
| 4.6 | సీవేజ్ స్లడ్జ్ లేదా ఇతర వ్యర్థాల శుద్ధి తర్వాత మిగిలిన స్లడ్జ్ | | |
| 4.7 | నిర్మాణం లేదా కూల్చివేత వ్యర్థాలు | | |
| 4.8 | యంత్రాలు లేదా పరికరాల వ్యర్థాలు | | |
| 4.9 | కలుషితమైన మృత్తికలు లేదా ఇతర సామగ్రి | | |
| 4.10 | వ్యవసాయ వ్యర్థాలు | | |
| 4.11 | ఇతర ఘన వ్యర్థాలు | | |

*గాలి లోకి విడుదల అయ్యే కలుషితాలు లేదా హానికారక, విష పూరిత లేదా నాక్సియస్ పదార్థాలు (గంటకు కిలోగ్రాములలో)*

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 5.1 | స్టేషనరీ లేదా మొబైల్ వనరుల నుంచి వచ్చే శిలాజ ఇంధనాలను మండించటం వలన వచ్చే కలుషితాలు | | |
| 5.2 | ఉత్పత్తి ప్రక్రియల నుంచి వెలువడే కలుషితాలు | | |
| 5.3 | నిల్వ, రవాణాతో సహా మెటీరియల్ హాండ్లింగ్‌ను వెలువదే కలుషితాలు | | |
| 5.4 | ప్లాంట్, పరికరాలతో సహా నిర్మాణ కార్యక్రమాలతో వెలువడే కలుషితాలు | | |
| 5.5 | నిర్మాణ సామగ్రి, మురికి నీరు, వ్యర్థాల నుంచి వచ్చే దుమ్ము వాసనలు | | |
| 5.6 | వ్యర్థాల ఇన్సినరేషన్ నుంచి వచ్చే కలుషితాలు | | |
| 5.7 | బహిరంగంగా వ్యర్థాలను కాల్చటం వలన వెలువడే కలుషితాలు (ఉదా: స్లాష్ మెటీరియల్, నిర్మాణ మిగులు) | | |
| 5.8 | ఇతర మూలాల నుంచి వచ్చే కలుషితాలు | | |

శబ్దాలు, ప్రకంపనలు, లేదా కాంతి, వేడి విడుదల

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 6.1 | పరికరాల ఆపరేషన్ వలన. ఉదా: ఇంజిన్లు, వెంటిలేషన్ ప్లాంట్, క్రషర్‌లు | | |
| 6.2 | పారిశ్రామిక లేదా ఇతర ప్రక్రియలు | | |
| 6.3 | నిర్మాణం లేదా కూల్చివేత నుంచి | | |
| 6.4 | బ్లాస్టింగ్ లేదా పైలింగ్ నుంచి | | |
| 6.5 | నిర్మాణ లేదా ఆపరేషనల్ ట్రాఫిక్ నుంచి | | |
| 6.6 | లైటింగ్ లేదా కూలింగ్ వ్యవస్థల నుంచి | | |
| 6.7 | ఇతర మూలాల నుంచి | | |

7. భూగర్భం లోనికి లేదా సీవర్స్, ఉపరితల జలాలు, భూగర్భ జలం, తీర ప్రాంత జలాలు, లేదా సముద్రం లోకి కలుషితాలు కలవటం వలన భూమి లేదా నీరు కలుషితమయ్యే ప్రమాదం

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 7.1 | హానికర పదార్థాల హాండ్లింగ్, నిల్వ, వినియోగం, లేదా చిందటం ద్వారా | | |
| 7.2 | నీరు లేదా నేల లోకి మురికి నీరు విడుదల కావటం (కలిసే విధానం, విడుదల అయ్యే ప్రదేశం) | | |
| 7.3 | గాలి లోకి విడుదల అయిన కలుషితాలు భూమిపై లేదా నీటిలో పేరుకోవటం | | |
| 7.4 | ఇతర మూలాల నుంచి | | |
| 7.5 | ఈ మూలాల నుంచి దీర్ఘకాలంలో కాలుష్యాలు ఏర్పడే ప్రమాదం ఉందా? | | |

8. ప్రాజెక్టు నిర్మాణం లేదా నిర్వహణ సమయంలో మానవారోగాన్ని లేదా పర్యావరణాన్ని ప్రభావితం చేసే ప్రమాదాలు

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 8.1 | నిల్వ, నిర్వహణ, వినియోగం లేదా హానికర పదార్థాల ఉత్పత్తి సందర్భంగా పేలుళ్లు, చిందటం, అగ్ని ప్రమాదాలు | | |
| 8.2 | ఇతర మూలాల నుంచి | | |
| 8.3 | సహజ ప్రకృతి విపత్తుల వలన ప్రాజెక్టు ప్రభావితమై పర్యావరణానికి నష్టం కలిగిస్తుందా? (ఉదా: వరదలు, భూకంపాలు, లాండ్ స్లయిడ్‌లు, క్లౌడ్‌బరస్ట్ వంటివి) | | |

9. అదే ప్రాంతంలో ప్రతిపాదిత లేదా కొనసాగుతున్న కార్యక్రమాలతో కలిసి లేదా పర్యావరణంపై ప్రభావం చూపే, పరిశీలించదగిన అంశాలు (తదనంతర అభివృద్ధి వంటివి)

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 9.1 | లైటీన్, అనుబంధ అభివృద్ధి లేదా ప్రాజెక్టు కారణంగా ప్రేరేపితమైన అభివృద్ధి పర్యావరణంపై చూపే ప్రభావం. ఉదా:<br>మద్దతునిచ్చే మౌలిక వసతులు (రహదారులు, విద్యుత్తు సరఫరా, వ్యర్థాలు లేదా వ్యర్థ జల శుద్ధి వంటివి)<br>ఇళ్ల అభివృద్ధి<br>వెలికితీసే పరిశ్రమలు<br>సరఫరా పరిశ్రమలు<br>ఇతరాలు | | |
| 9.2 | ప్రాంతాన్ని తర్వాత వినియోగించటం వలన పర్యావరణంపై ప్రభావం పడటం | | |
| 9.3 | తర్వాత అభివృద్ధికి అవకాశం కల్పించటం | | |
| 9.4 | అప్పటికే అమలులో ఉన్న లేదా ప్రతిపాదిత ప్రాజెక్టులతో కలిసి పర్యావరణంపై సంఘటిత ప్రభావాన్ని చూపటం | | |

*III.* పర్యావరణ సున్నితత్వం

| క్రమ సంఖ్య | ప్రాంతం | పేరు/ఐడెంటిటీ | ఏరియల్ దూరం (15 కి.మీ. లోపు) ప్రాతిపదిత ప్రాజెక్టు ప్రాంత సరిహద్దు |
|---|---|---|---|
| 1. | జీవవరణ పరంగా, లాండ్‌స్కేప్ పరంగా, సాంస్కృతిక విలువల పరంగా అంతర్జాతీయ ఒడంబడికలు, జాతీయ లేదా స్థానిక చట్టాల ద్వారా సంరక్షింప బడుతున్న ప్రాంతాలు | | |
| 2. | పర్యావరణ పరంగా ప్రాధాన్యత ఉన్న ప్రాంతాలు (తడి నేలలు, జల ప్రవాహాలు, లేదా ఇతర జలాశయాలు, కోస్టల్ జోన్, బయోస్ఫియర్‌లు, కొండలు, అడవులు) | | |
| 3. | రక్షిత, ప్రాధాన్యత కలిగిన, సున్నితమైన వృక్ష జంతు జాల సంతానాభివృద్ధి, గూళ్లు, ఆహారం, విరామం, వలసల వంటి వాటికి ఉపయోగపడే ప్రాంతాలు | | |
| 4. | ఇన్‌లాండ్, తీర, సముద్ర, భూగర్భ జలాలు | | |
| 5. | రాష్ట్ర, జాతీయ సరిహద్దులు | | |
| 6. | వినోదం, యాత్రా స్థలాల కోసం ప్రజలు ఉపయోగించే మార్గాలు లేదా సదుపాయాలు | | |
| 7. | డిఫెన్స్ ఏర్పాట్లు | | |
| 8. | జన సాంద్రత ఎక్కువగా ఉన్న నిర్మాణ ప్రాంతాలు | | |

| | | | |
|---|---|---|---|
| 9. | మానవ నిర్మిత భూ వినియోగ ప్రదేశాలు (ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రార్థనాలయాలు, కమ్యూనిటీ సదుపాయాలు) | | |
| 10. | ప్రముఖమైన, అత్యంత నాణ్యమైన, అరుదైన వనరులున్న ప్రాంతాలు (భూగర్భ జల వనరుల ప్రాంతాలు, ఉపరితల జల వనరుల ప్రాంతాలు, అటవీకరణ, వ్యవసాయం, ఫిషరీలు, టూరిజం, ఖనిజాలు) | | |
| 11. | అప్పటికే కలుషితమైన లేదా పర్యావరణపరంగా నష్టపోయిన ప్రాంతాలు (చట్టపరంగా ఏర్పాటయిన పర్యావరణ ప్రమాణాలను అధిగమించటం) | | |
| 12. | సహజ విపత్తులకు గురయ్యే ప్రాంతాలు, తద్వారా ప్రాజెక్టు పర్యావరణంపై ప్రభావం చూపటం (భూకంపాలు, సబ్సిడెన్స్, లాండ్‌స్లయిడ్, క్షయం, వరదలు, లేదా తీవ్రమైన వాతావరణ పరిస్థితులు) | | |

**ప్రతిపాదిత తీర ప్రాంత నియంత్రణ నోటిఫికేషన్, 2010**

- ఇప్పటికే ఉన్న తీర ప్రాంత నియంత్రణ జోన్ నోటిఫికేషన్, 1991 లో ప్రీయాంబుల్, లక్ష్యం లేదు. కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నోటిఫికేషన్, 1991 లక్ష్యం ఏమిటని వేర్వేరు కోర్టులు పదేపదే ప్రశ్నించటం జరిగింది.
- ఇటాలిక్‌లు మరియు బోల్డ్ కొత్తగా చేర్చిన అంశాలను సూచిస్తాయి
- ఇటాలిక్‌లు అంటే, ప్రొవిజన్‌లు / పదాలను సరి చేయటం లేదా రేషనలైజింగ్
- అనుబంధం – 1 (తీర ప్రాంత నిర్వహణ ప్రణాళిక తయారీ మార్గదర్శకాలు), అనుబంధం – 4 (తీర ప్రాంత నియంత్రణ క్రింద క్లియరెన్స్ కోరేందుకు ఉద్దేశించిన ఫారం – 1) పూర్తిగా కొత్తగా జత చేసినవి.